# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal


సంపుటి - 20 | సంచిక - 207 | హైదరాబాద్ | శనివారం 07-02-2026 | పేజీలు : 12 | వెల : 1.00



11లో

టీం 11... కల్తీకి, హత్యలకు బ్రాండ్ అంబాసిడర్లు: మంత్రి నారా లోకేశ్

## కేసీఆర్, కేటీఆర్‌లను
# కాపాడుతున్నది ఆయనే


11లో

- వారిద్దరినీ కిషన్ రెడ్డి కాపాడుతున్నారని విమర్శలు
- కిషన్ రెడ్డి కల్వకుంట్ల కిషన్ రావుగా మారిపోయారని ఎద్దేవా
- అరవింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్ స్మార్ట్ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్న


11లో

## నగరంలో కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం..

- బోరబండ, సుమారుకుంటలో భారీ ఆక్రమణల తొలగింపు


11లో

## మున్సిపల్ ఎన్నికలు.. బీజేపీ మేనిఫెస్టో విడుదల

- తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా
- బీజేపీ గెలిస్తే పెండింగ్ పనుల్లో వెసులుబాటు కల్పిస్తామన్న రామచందర్ రావు
- యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామని హామీ



## సింగపూర్ నుంచి చైనాకు వెళుతున్న నౌకలో భారత అధికారి అదృశ్యం

- మర్చంట్ నేవీ అధికారి సార్థక్ మహాపాత్రో అదృశ్యం
- ఫిబ్రవరి 2న తల్లిదండ్రులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడిన నేవీ అధికారి
- మరుసటి రోజు నుంచి అదృశ్యం

11లో

## ఈ తరహా రాజకీయాన్ని
# ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు

- బలప్రదర్శన కాదు.. అభివృద్ధి ముఖ్యమన్న చంద్రబాబు
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చి చూపిస్తామని వెల్లడి
- గత ప్రభుత్వంలో పోలవరం డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయిందని విమర్శ
- కల్తీ నెయ్యితో లడ్డూ ప్రసాదం తయారు చేయించారని ఆరోపణ
- భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ


11లో

## సలహాలన్నీ తీసుకోవాలి
## కానీ సరిపోయేది ఎంచుకోవాలి: మోదీ

- విద్యార్థులతో 'పరీక్షా పే చర్చా' కార్యక్రమంలో ప్రధాని
- ఇంటర్నెట్ చీప్ గా వస్తోందని సమయం వృథా చేసుకోవద్దని హితవు
- ఆటలు ఆడటం సరదాగా చూడొద్దు.. అదొక నైపుణ్యమని సూచన

11లో





## హిందూపురంలో కాల్పుల కలకలం

### రౌడీషీటర్‌పై పోలీసుల ఫైరింగ్

- హిందూపురంలో రౌడీషీటర్‌పై పోలీసుల కాల్పులు
- సీఐ, కానిస్టేబుల్‌పై కత్తితో దాడి చేసి పారిపోయేందుకు యత్నం
- నిందితుడిపై ఏపీ, కర్ణాటకలో 90 కేసులు నమోదు

11లో

## జగన్ గుంటూరు పర్యటన.. పలువురు నేతలపై కేసులు నమోదు

11లో



# మోడీ మ్యాజిక్...

ఏకకాలంలో పరస్పర శత్రువులతో సన్నిహిత సంబంధాలు కొనసాగించడం, వ్యాపార వాణిజ్య బంధాలు కొనసాగించడం, ఇరు దేశాల నుంచి ప్రశంసలు పొందడం ఇటీవలి కాలంలో ఈ ఘనతను మన ప్రధాని నరేంద్రమోదీ సాధించారు. ఇటీవల మోదీ సౌదీ అరేబియా వెళ్లారు. అక్కడ ప్రశంసలు పొందారు. తర్వాత ఇరాన్ వెళ్లారు. ఇరాన్ మోదీకి ఏకంగా అత్యున్నత పురస్కారం ప్రదానం చేసింది. రెండు దేశాలు నరేంద్రమోదీ, భారత్ గురించి గౌరవంగా మాట్లాడతాయి. ఇజ్రాయెల్, పాలస్తీనా బద్ధ శత్రువులు, మోదీ ఇజ్రాయెల్ వెళ్లారు. అత్యున్నత పురస్కారం పొందారు. మోదీ మై ఫ్రెండ్ అని నెతన్యాహుతో అనిపించుకున్నారు. తర్వాత పాలస్తీనాకు వెళ్లారు. అక్కడి ప్రభుత్వ ప్రశంసలు పొందారు. అనేక వాణిజ్య ఒప్పందాలు చేసుకుని వచ్చారు. తాజాగా జనవరి 30న భారత్ దేశంలో కీలక సమావేశం జరిగింది. భారత అరబ్ దేశాలకు సంబంధించిన కీలక సమావేశం ఇంది. 22 ముస్లిం దేశాలకు చెందిన విదేశీ వ్యవహారాల మంత్రులు మన దేశంలో సమావేశం అయ్యారు. భారత్, యూఏఈ అధ్యక్షతన హైదరాబాద్ హౌస్‌లో ఈ భేటీ జరిగింది. ఇండో అరబ్ ఫారన్ మినిస్టర్స్ కాంక్లేవ్‌లో విదేశీ వ్యవహారాల మంత్రులు సెక్రెటరీలు పాల్గొన్నారు.సౌదీ?యూఏఈ మధ్య యెమెన్‌లో టెన్షన్స్ (హూతీ దాడులు), ఇరాన్‌పై చాలా అరబ్ దేశాల వ్యతిరేకత. తుర్కీ, పాకిస్తాన్, సౌదీ ఇస్లామిక్ నాటో ఏర్పాటు చేస్తుంటే, గాజాలో ట్రంప్ చేతిలో ఇంటర్నేషనల్ స్టెబిలైజేషన్ ఫోర్స్ దింపే ప్రయత్నాలు. ఇటువంటి సమయంలో 22 దేశాల మంత్రులు, సెక్రెటరీలు భారత్‌లో సమావేశం కీలకంగా మారింది.సదస్సు తర్వాత ఇజ్రాయెల్ మోదీకి ఆహ్వానం పంపింది. రక్షణ, ఆయుధ సహకారం భారత్‌తోనే పరిమితమని ప్రకటన చేసింది. ఇక పాలస్తీనా విదేశాంగ మంత్రి వర్సెన్ ఆగా బెకియాన్ షాహీన్ సదస్సుకు హాజరై గాజా పునర్నిర్మాణంలో భారత్ పాత్ర కోరారు. 'భారత్ మాత్రమే ఇది చేయగలదు' అని ఆశాభావం. పాకిస్తాన్‌ను పక్కనపెట్టి భారత్‌పై విశ్వాసం ప్రకటించడం మోదీ విజయంఈ సదస్సును చూసి మన పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లో కడుపు మండుతోంది. పాక్ గాజా ఫోర్స్‌లో చేరాలా లేదా అని సంకీర్ణంలో ఉంది. భారత్ 22 ముస్లిం దేశాలను ఏకతాటిపైకి తీసుకురావడం, కీలకంగా మారింది. ఇది మోదీ డిప్లొమసీ శైలి. శత్రువుల మధ్య స్నేహం చిగురింపజేయడం పొరుగుదేశాలు జీర్ణించుకోలేకపోతున్నాయి.ఈ సదస్సు వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తుంది. మధ్యప్రాచ్యంలో భారత్ ప్రభావం పెరుగుతుంది. భారత్ రాజకీయ బలాన్ని తెలియజేస్తోంది. మోదీ ఈ డైనమిక్ బ్యాలెన్స్‌తో భారత్‌ను గ్లోబల్ ఫోరంలో ముందుంచారు. ప్రపంచంలో 57 ముస్లిం దేశాలు ఉన్నాయి. ఇవి నాటో తరహా కూటమిగా ఏర్పడేందుకు పాకిస్తాన్ ప్రయత్నాలు చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్‌కు ఇస్లామిక్ నాటో అవసరమైంది. ఈమేరకు చాలా దేశాలతో పాకిస్తాన్ సంప్రదింపులు జరిపింది. కానీ ఇస్లామిక్ నాటో కొలిక్కి రావడంలేదు. ఈ క్రమంలో సౌదీ అరేబియా, టర్కీతో పాకిస్తాన్ డిఫెన్స్ డీల్ చేసుకుంది. మూడు కలిసి కూటమిగా ఏర్పడ్డాయి. దీంతో ఇస్లామిక్ నాటోకు అడుగు పడినట్లు పాకిస్తాన్ ప్రచారం చేస్తోంది. ఈ తరుణంలో టర్కీ షాక్ ఇచ్చింది.పాకిస్తాన్, సౌదీ అరేబియా, టర్కీ మధ్య ఒప్పందం మొదట బంగ్లాదేశ్‌తో కలిపి ఊహించబడింది. తర్వాత ఈ మూడు దేశాలకు మారింది. ఆయుధాల సరఫరా ఆధారంగా ఏర్పడింది. సౌదీ అరేబియా పాకిస్తాన్‌పై ఆధారపడి, అవసర సైనిక సహాయం కోరుతోంది.యూఏఈ, హూతీల మధ్య ఘర్షణల నేపథ్యంలో సౌదీ అరేబియాకు అదనపు సైన్యం అవసరం. పాకిస్తాన్ నుంచి అద్దె స్థాయిలో సైనికులను తీసుకురావాలని భావిస్తోంది. ఈ సందర్భంలో టర్కీతో ఆయుధాల ఒప్పందం ఏర్పడింది.టర్కీ తాజా ప్రకటనలో ఈ ఒప్పందం ఆయుధాల అమ్మకానికి మాత్రమేనని స్పష్టం చేసింది. పాక్, సౌదీకి సామర్థ్యం ఆధారంగా ఆయుధాలు సరఫరా చేస్తామని తెలిపింది. నాటో లేదా సైనిక అలయన్స్ రకం కాదని స్పష్టం చేసింది. తాము యూరోపియన్ యూనియన్‌లో ఉన్నామని వెల్లడించింది.సౌదీ అవసరాలకు పాక్ సైనిక మద్దతు, టర్కీ ఆయుధాలు అందించడం వ్యాపార లాభాలకు మార్గం. ఇది సైనిక కూటమి కాకుండా ఆర్థిక?సాంకేతిక సహకారంగా మారింది.మరో వైపు ఈజిప్ట్ నుంచి వచ్చిన ప్రతిపాదనలో సైన్యం, వైమానిక దళం, కమాండో యూనిట్ల మధ్య మెరుగైన సమన్వయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు సమగ్ర ట్రైనింగ్, లాజిస్టిక్స్, సైనిక వ్యవస్థలను ఏర్పాటుచేయడం కూడా ఉన్నాయి.అలాగే, సభ్య దేశాలు, సైనిక నాయకత్వంతో సంప్రదింపుల ఆధారంగా సైనిక బలగాలను ఉపయోగించడానికి అనుమతి ఇవ్వనున్నారు.లెబనీస్ మీడియా సంస్థ అల్ అఖ్బర్ కథనం ప్రకారం, ఈజిప్ట్ ఈ రకమైన సైనిక సంకీర్ణానికి 20,000 మంది సైనికులను అందజేస్తామని ప్రతిపాదనలో పేర్కొంది. అయితే సౌదీ అరేబియా సహకారంపరంగా రెండో అతిపెద్ద దేశం అవుతుంది.ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దేల్ ఫత్తా అల్-సిసి దీని గురించి అనేక దేశాలతో మాట్లాడారు.ఈ రకమైన సైనిక సమన్వయాన్ని ఈ ప్రాంతంలోని దేశాలు ఇంతకుముందూ చూశాయి- మొదటి గల్ఫ్ యుద్ధం లేదా ఇజ్రాయెల్‌పై జరిగిన అనేక యుద్ధాలలో.అరబ్, ఇస్లామిక్ దేశాల మధ్య ఇటువంటి సైనిక కూటమిని - సెంట్రల్ ట్రీటీ ఆర్గనైజేషన్ - బాగ్దాద్ ఒప్పందం అని పిలిచేవారు. ఇది 1955 నుంచి 1979 వరకు కొనసాగింది.దోహాలో ఇజ్రాయెల్ దాడిపై అరబ్ దేశాల నుంచి తీవ్ర స్పందన వచ్చింది. ఈ ప్రాంతంలో ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు కలిగి ఉన్న యూఏఈ కూడా విమర్శించింది.

# వైసిపిపై కూటమి బ్రహ్మాస్త్రం సిద్ధం

విజయవాడ, ఫిబ్రవరి 6, ( భారత శక్తి ప్రతినిధి,

ఏపీ విషయంలో భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రత్యేకంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో సమావేశం కావడం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ పర్యటన నుంచి వచ్చిన వెంటనే పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబుతో సమావేశం అయ్యారు. వారిద్దరి మధ్య సుదీర్ఘ భేటీ కొనసాగింది. ఇది సాధారణ భేటీ కాదని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పెకిలించే భారీ వ్యూహంతో జరిగిన సమావేశం అని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లోని ప్రకంపనలు సృష్టిస్తోంది. మున్ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా అంశాల్లో టార్గెట్ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.పవన్ ఢిల్లీ వెళ్లారు. అమిత్ షా తో భేటీ అయ్యారు. అటు నుంచి వచ్చిన వెంటనే జనసేన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలకు కీలక ఆదేశాలు ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే విషయంలో వైఫల్యాలను ప్రస్తావించారు. చివరకు తన సోదరుడు నాగబాబును సైతం తప్పు పడుతూ మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. తిరుమల లడ్డు వివాదానికి సంబంధించి ఎందుకు మాట్లాడలేదని కూడా ప్రశ్నించారు. అలా సొంత పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసిన పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబుతో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈరోజు మళ్లీ సీఎం చంద్రబాబు తో పాటు బిజెపి నేతలతో కూడా సంయుక్త సమావేశం నిర్వహిస్తున్నారు పవన్. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసుకుంటూ భారీ వ్యూహం సిద్ధమవుతున్నట్లు స్పష్టమవుతోంది.నెయ్యి వివాదానికి సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం చేపట్టిన విచారణ, దానికి సంబంధించి ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేసింది. అయితే 36 మంది నిందితులుగా చూపింది. అందులో కల్తీ నెయ్యి సరఫరా చేసిన డైరీ యజమానులు, టిటిడి మాజీ ఉద్యోగుల పాత్ర బయటపడింది. నెయ్యి బదులు పామాయిల్ మిశ్రమాన్ని, కెమికల్స్ ను వాడి కోట్లాదిమంది భక్తుల నమ్మకాన్ని తాకట్టు పెట్టిన వారిని అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం బలమైన సందేశాన్ని పంపాలని నిర్ణయించింది. కేవలం అరెస్టులకి పరిమితం కాకుండా.. గత ప్రభుత్వంలోని కీలక నేతల ప్రమేయంపై ఆధారాలను ప్రజల ముందు ఉంచే ఆలోచనలో ఉంది కూటమి.ఒక్క మాటలో చెప్పాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక విధానాలను ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేయనుంది కూటమి. ఈ అంశాన్ని కేవలం ఒక కేసుగా మాత్రమే కాకుండా.. హిందూ ధర్మ పరిరక్షణ కోణంలో సామాన్య భక్తుల దగ్గరకు తీసుకెళ్లాలని చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఎదురుదాడిని సమర్థవంతంగా తిప్పి కొట్టడమే కాకుండా.. వారు చేసిన తప్పులను ప్రజల వద్ద చర్చించేలా ప్రచార వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో ప్రజాక్షేత్రంలో భారీ బహిరంగ సభలు లేదా ధర్మరక్షణ యాత్రల ద్వారా ప్రజలకు వాస్తవాలను వివరించే అవకాశం ఉంది. ఈ విషయంపైనే పవన్ కళ్యాణ్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో చర్చించారని.. ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత పవన్ ఈ విషయంపై సీఎం చంద్రబాబుతో చర్చించారని.. ఈరోజు రాష్ట్ర బిజెపి నేతలతో కలిసి భారీ వ్యూహరచన చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే టార్గెట్ అవుతుందన్నమాట.

# ఎన్నికల బరిలో అంబటి కూతురు

గుంటూరు, ఫిబ్రవరి 6,భారత శక్తి ప్రతినిధి,

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఊహాగానాలకు ఎప్పుడూ కొదవ ఉండదు. వాస్తవంగా ఏమి జరుగుతున్నవి కాకుండా, జరగవచ్చున్న అంచనాలే చాలాసార్లు పెద్ద చర్చకు దారి తీస్తుంటాయి. తాజాగా అలాంటి ప్రచారమే ఒకటి రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు కు సంబంధించిన ఘటనల తరువాత మొదలైన చర్చలు ఇప్పుడు ఆయన కుటుంబం వరకూ వెళ్లాయి. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంబటి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం, ముఖ్యంగా ఆయన కుమార్తెలతో మాట్లాడిన తీరు ఈ ప్రచారానికి మరింత ఊతమిచ్చింది.గుంటూరు జిల్లా (లోని అంబటి ఇంటికి జగన్ వెళ్లిన సమయంలో ఆయన కుమార్తె మౌనిక మీడియా ముందు కనిపించడం, ఇంటిపై జరిగిన దాడులకు సంబంధించిన వత్రాలు, ఫోటోలను అందించడం రాజకీయంగా కొత్త చర్చకు తెరలేపింది. ప్రెస్‌మీట్‌లో కూడా ఆమె జగన్ పక్కనే నిలబడి సహకరించడం గమనార్హంగా మారింది. దీనితో వైసీపీ వర్గాల్లోనే కాకుండా సోషల్ మీడియాలో కూడా ఆమె పాత్రపై ఆసక్తికరమైన విశ్లేషణలు మొదలయ్యాయి.ఇదిలా ఉండగా, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ భవిష్యత్ ప్రణాళికలపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఆ నియోజకవర్గం పార్టీకి అనుకూలంగా రాలేదు. వరుసగా మూడు ఎన్నికల్లో ఓటమి ఎదురవడంతో 2029 ఎన్నికలపై పార్టీ పెద్దలు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. అంబటి రాంబాబును అక్కడ ఇంచార్జ్‌గా నియమించడం, ఆయన రాజకీయ కార్యకలాపాలను ఆ ప్రాంతంలో పెంచడం ఈ ఆలోచనలకు బలం చేకూర్చింది.అయితే తాజా పరిణామాల నేపథ్యంలో మరో కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. పశ్చిమ



నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి కి ధీటుగా ఈసారి మహిళా అభ్యర్థినే నిలబెట్టాలన్న ఆలోచన వైసీపీలో చర్చకు వస్తోందని అంటున్నారు. అంబటి ఇంటిపై దాడి ఘటన తరువాత, మౌనిక మీడియాతో మాట్లాడిన తీరు, జగన్ పరామర్శ సమయంలో ఆమె చూపిన ఆత్మవిశ్వాసం చూసిన తర్వాత ఆమెను రాజకీయాల్లోకి తీసుకురావాలన్న అభిప్రాయం కొంతమంది నేతల్లో వ్యక్తమవుతున్నట్లు ప్రచారం సాగుతోంది.మహిళా అభ్యర్థి, పైగా బాధిత కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అయితే ప్రజల్లో సానుభూతి లభించే అవకాశముందని కొందరు భావిస్తున్నారు. దీనితో పాటు మహిళా కార్డు, విక్టిమ్ కార్డు రెండూ కలిసి పనిచేస్తాయన్న లెక్కలూ వినిపిస్తున్నాయి. అంబటి రాంబాబు కూడా తన కుమార్తె రాజకీయ ప్రవేశానికి సహకరిస్తారన్న మాటలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ ఇప్పటికి కేవలం ప్రచారాలే. అధికారికంగా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. రాజకీయాల్లో ఊహాగానాలు నిజమవుతాయా లేక కాలంతో కలిసి మాయమవుతాయా అన్నది వేచి చూడాల్సిందే.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు స్పాట్ డెడ్

జనగామ్ ఫిబ్రవరి 6, భారత శక్తి ప్రతినిధి,

జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జనగామ పట్టణంలోని ఫ్లై ఓవర్ పై బొలెరో వాహనం,బైకు ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన నవీన్ అక్కడిక్కడే మృతి చెందాడు. జనగామ మండలం శామీర్ పేట కు చెందిన అభిలాష్ కు తీవ్ర గాయాలు కావడంతో జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అభిలాష్ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కొరకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

## ఆర్టీసీ బస్సులో మంటలు? ప్రయాణికులు సురక్షితం

నెల్లూరు ఫిబ్రవరి 6, ( తిరుపతి నుంచి వినుకొండ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగాయి. విన్నమాల వద్దకు చేరుకోగానే బస్సులో మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన ప్రయాణికులు వెంటనే బస్సు దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వెనుక సీటులో ఉన్న ప్రయాణికుడు టికెట్ తీసుకునేందుకు లేచినప్పుడు మంటను గుర్తించి, తోటి ప్రయాణికులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ఘటన సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నారు.

## నిలదీసిన ఓటరు పై దాడి

అదిలాబాద్ ఫిబ్రవరి 6, ( ప్రచారంలో నిలదీసిన ఓటరుపై కాంగ్రెస్ అభ్యర్థి రాత్రి ఇంటికొచ్చి దాడి చేసాడు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని 44వ వార్డు నెహ్రూ నగర్ ప్రాంతంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ అభ్యర్థి వెళ్లాడు. ఎన్నికలు ఉన్నప్పుడే వస్తారా అని, నాలాలు తీయడం లేదని, ఇతర సమస్యల గురించి కాంగ్రెస్ అభ్యర్థిని స్థానికుడు నిలదీసాడు.

# విశాఖపట్నం టు రాయ్‌పూర్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే

విశాఖపట్టణం, ఫిబ్రవరి 6, భారత శక్తి ప్రతినిధి,

ఏపీ మీదుగా విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్‌కు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం జరుగుతోంది. ఈ మేరకు విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో పులు వేగవంతం చేశారు. చిన్నయ్యపాలెం దగ్గర ఇంటర్ ఛేంజ్, సూరెడ్డి పాలెం దగ్గర డబుల్ ట్రపెంట్ కూడా నిర్మాణం చేస్తున్నారు. ఈ పనుల్ని వేగవంతం చేసి వచ్చే ఏడాది నాటికి పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ హైవే అందుబాటులోకి వస్తే రాయ్‌పూర్ 6 గంటల్లో వెళ్లొచ్చంటున్నారు.ఆంధ్రప్రదేశ్ మీదుగా నిర్మిస్తున్న మరో గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులపై కీలక అప్డేట్ వచ్చింది. విశాఖపట్నాన్ని రాయపూర్‌తో కనెక్ట్ చేసే ఈ ఆరు లైన్ల ఈ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులు సబ్బవరం- షీలానగర్ మధ్య వేగవంతం అయ్యాయి. ఈ హైవే పనుల్లో భాగంగా చిన్నయ్యపాలెం దగ్గర ఇంటరఛేంజ్ నిర్మాణం జరుగుతోంది. అలాగే సూరెడ్డిపాలెం సమీపంలో డబుల్ ట్రంపెట్ కూడా నిర్మాణం చేస్తున్నారు. అక్కడ భూమిని చదును చేసి ల్యాండ్ ఫిల్లింగ్, డ్రైనేజీల నిర్మాణానికి కాలువల్ని తవ్వుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా పెద్ద, పెద్ద మెషిన్ల సాయంతో కార్మికులు పనుల్ని చేపట్టారు.సబ్బవరం-షీలానగర్ మధ్య చేపట్టిన హైవే పనుల్లో భాగంగా.. అమృతపురం శివారు సూరెడ్డిపాలెం నుంచి షీలానగర్ మొత్తం 12.66 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుగుతోంది. అయితే 8 కిలోమీటర్లు ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్‌తో షీలానగర్ దగ్గర ఎన్‌హెచ్-16, విశాఖపట్నం పోర్టు రోడ్డుకు కనెక్ట్ చేస్తారు. గతంలోనే ఈ రోడ్డుకు నిధులు మంజూరైనా భూసేకరణ ఆలస్యం కావడంతో పనుల్లో కూడా జాప్యం జరిగింది. ఇప్పుడు అన్ని సమస్యలు పరిష్కారం కావడంతో పనులు మరింత ఊపందుకున్నాయి. విశాఖపట్నం-రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ హైవేను నాలుగు ప్యాకేజీలుగా పనులు చేపట్టారు. విజయనగరం జిల్లా కంటకాపల్లి నుంచి అనకాపల్లి జిల్లా సబ్బవరం వరకు నాలుగో ప్యాకేజీ కింద పనులు పూర్తి చేశారు. ఈ హైవే చిన్నయ్యపాలెం దగ్గర అనకాపల్లి-ఆనందపురం హైవేలో కలిసేలా ప్లాన్ చేశారు.రాయ్‌పూర్ వైపు నుంచి వచ్చే వాహనాలు కిలోమీటరు దూరంలో ఉండే సూరెడ్డిపాలెం వరకు అనకాపల్లి-ఆనందపురం హైవేలోనే ప్రయాణించాల్సి ఉంటుంది. అక్కడ డబుల్ ట్రంపెట్ నిర్మాణం జరుగుతోంది.. షీలానగర్ వైపు నుంచి వచ్చే వాహనాలు అనకాపల్లి, ఆనందపురం, రాయపూర్ వైపు వెళ్లేలా ఈ డబుల్ ట్రంపెట్ నిర్మాణం చేపట్టారు. 2027 చివరికి సబ్బవరం-షీలానగర్ మధ్య ఈ హైవే అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. ఈ హైవే అందుబాటులోకి వస్తే విశాఖలోని నేషనల్ హైవేపై భారీ వాహనాల రద్దీ తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. అంతేకాదు ఈ హైవే మొత్తం అందుబాటులోకి వస్తే విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్ 6 గంటల్లో వెళ్లొచ్చంటున్నారు.

ఫ్రీ సిగ్నల్ జర్నీ

విశాఖపట్నంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టే దిశగా మరో ముందడుగు పడింది. నగరంలో కీలకమైన ఎన్ఏడీ కూడలి దగ్గర కాకానినగర్ దగ్గర ఆర్వోబీ ప్రారంభానికి సిద్ధమైంది. ఎయిర్‌పోర్టుకు వెళ్లేందుకు ఇబ్బందులు తొలగిపోతాయని చెబుతున్నారు. ఈ పనునలు ముగింపు దశలో ఉండగా.. ఈ ఆర్వోబీని ఈ నెలలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాకానినగర్ కూడలికి సమీపంలో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కూడా నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సాయంతో హైవేలు, రైల్వే ప్రాజెక్టుల్ని వేగవంతం చేసింది. విశాఖపట్నంలో కీలకమైన ఆర్వోబీ (రైల్ ఓవర్ బ్రిడ్జి) అందుబాటులోకి రాబోతోంది. నగరంలో కీలకమైన ఎన్ఏడీ కూడలికి వెళ్లేందుకు.. అక్కడి నుంచి ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లేందుకు ఈజీగా ఉంటుంది. ఎన్ఏడీ ఫ్లై ఓవర్ నుంచి కాకానినగర్ కూడలికి వెళ్లేందుకు ఈ ఆర్వోబీ పనులు ముగింపు దశకు వచ్చాయి.. త్వరలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలగిపోతాయంటున్నారు.వాస్తవానికి ఎన్ఏడీ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టిన సమయంలోనే ఆ ఆర్వోబీ కూడా రెండేళ్ల క్రితమే పూర్తి చేయాల్సింది. అయితే కోల్‌కతా-చెన్నై మెయిన్ లైన్‌లో నిర్మాణం చేయాల్సి ఉండటంతో అనుమతుల రాకపోవడంతో ఆలస్యం అయ్యింది. ఈ ఆర్వోబీని 18 మీటర్ల ఎత్తులో 210 మీటర్ల పొడవుతో రైలు పట్టాలపై నిర్మాణం చేశారు. ఆ ఆర్వోబీకి రెండు పక్కల అప్రోచ్ రోడ్లు కూడా ఉన్నాయి. ఎన్ఏడీ కూడలి నుంచి 200 మీటర్లు.. అటు ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డులో 300 మీటర్ల పొడవుతో లింక్ చేస్తున్నారు. ఈ పనులు చివరి దశలో ఉన్నాయి.. ప్రస్తుతం ఎన్ఏడీ వైపు నుంచి మట్టి తవ్వి రోడ్డు నిర్మాణం, రెయిలింగ్ పనులు నిర్వహిస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ వైపు తారు రోడ్డు పనుల చేస్తున్నారు. ఇక్కడ మొత్తం ఆరు రోడ్లు అందుబాటులోకి వస్తాయి. ఎన్ఏడీ ఫ్లై ఓవర్ కింద, పై నుంచి రాకపోకలకు అవకాశం ఉంటుంది.ఈ నెల 15 నుంచి ఆర్వోబీ అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. దీని కోసం 24 గంటలూ పనులు కొనసాగుతున్నాయి.. అయితే కాకాని నగర్ కూడలి దగ్గర విప్ గణబాబు సూచనలతో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మిస్తున్నారు. కాకానినగర్ కూడలికి 100 మీటర్ల ముందు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులు కూడా త్వరలోనే మొదలవుతాయని అధికారులు చెబుతున్నారు. ఈ బ్రిడ్జి కూడా పూర్తి చేస్తే సిగ్నల్ లేకుండానే రాకపోకలు సులభంగా ఉంటాయి అంటున్నారు. మొత్తం మీద నగరంలో ట్రాఫిక్ ఫ్రీ జర్నీకి ఈ ఆర్వోబీ కీలకంగా మారనునంది.

# బెంగళూరు టూ చెన్నై....

తిరుపతి, ఫిబ్రవరి 6, ( భారత శక్తి ప్రతినిధి,

ఏపీలో మరో కొత్త రైల్వే లైన్ పనులు చాలాకాలంగా నిలిచిపోయాయి. భూసేకరణ పూర్తి చేసినా సరే.. రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడంతో పనులు ఆగాయి. 15 ఏళ్ల క్రితం చిత్తూరు జిల్లా కుప్పం నుంచి కర్ణాటకలోని మారికుప్పం వరకు కొత్త రైల్వే ట్రాక్ ప్లాన్ చేశారు. కర్ణాటకలో పనులు వేగంగా జరుగుతుంటే.. ఏపీలో మాత్రం ఆగాయి. ఈ రైల్వే లైన్ పూర్తి చేస్తే మరిన్ని రైళ్లు నడిపే అవకాశం ఉంటుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టింది. కేంద్రం సహకారంతో నిధులు తీసుకొచ్చి పనులు పరుగులు పెట్టిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఆలస్యం అవుతున్న మరో కీలకమైన రైల్వే లైన్ పనులలో కీలక ముందడుగు పడింది. చిత్తూరు జిల్లాకు సంబంధించిన కుప్పం-మారికుప్పం (కర్ణాటక) కొత్త రైల్వే ట్రాక్ పనులు మరింత వేగవంతం చేశారు. ఈ రైల్వే లైన్ సమీపంలో 30 కిలో మీటర్లు వెళితే కర్ణాటక వస్తుంది.. ఇటు తమిళనాడు కూడా ఉంటుంది. కుప్పం రైల్వే స్టేషన్ కూడా చెన్నై-బెంగళూరు రైలు మార్గంలోనే ఉంది. ఈ స్టేషన్ మీదుగా రోజూ రైళ్లు పరుగులు తీస్తూనే ఉంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే కుప్పం రైల్వే స్టేషన్ మూడు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉంది. అందుకే ఈ స్టేషన్‌ను ప్రస్తుతం అమృత్ భారత్‌లో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టారు. ఇప్పుడు కుప్పం మారికుప్పం (కర్ణాటక) మధ్య కొత్త రైల్వేట్రాక్ పనులు పూర్తి చేసి.. త్వరగా అందుబాటులోకి తీసుకొస్తే ప్యాసింజర్ రైళ్ల సంఖ్య పెరుగుతుంది అంటున్నారు. 2011లో 23.7 కి.మీ పొడవున కుప్పం-మారికుప్పం మధ్య కొత్తగా రైల్వే ట్రాక్ నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఈ మేరకు అధికారులు భూసేకరణ కోసం ప్రతిపాదనల్లో భాగంగా.. గుడుపల్లె మండలం పరిధిలోన గ్రామాల్లో 238.50, కుప్పం మండలంలోని గ్రామాల్లో 9.15 ఎకరాలు భూసేకరణ చేయాలని నిర్ణయించారు. నాలుగేళ్ల క్రితం భూ సేకరణ కోసం ఆదేశాలు ఇచ్చారు. అయితే కర్ణాటక ప్రాంతంలో భూసేకరణ పనులు పూర్తి చేసుకుని మారికుప్పం నుంచి చిత్తూరు సరిహద్దు వరకు పనులు వేగవంతం చేశారు. ఏపీ పరిధిలో మాత్రం ఈ రైల్వే ట్రాక్‌కు సంబంధించి పనులు చేయలేదు. గత ప్రభుత్వ హయంలో రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో జాప్యం జరిగింది. కూటమి ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లించింది.. ఇంకా కొందరికి చెల్లించాల్సి ఉంది.ఈ కొత్త రైల్వే ట్రాక్‌కు సంబంధించి ఏపీ పరిధిలోని గుడుపల్లె, కుప్పం మండలాల్లో భూసేకరణ పూర్తి చేశామని అధికారులు చెబుతున్నారు. రైతులకు రూ.1.68 కోట్లు పరిహారం చెల్లించాల్సి ఉందని.. వారికి డబ్బులు చెల్లించిన తర్వాత పనులు ప్రారంభిస్తామన్నారు. కర్ణాటకలోని మారికుప్పం రైల్వే స్టేషన్ నుంచి కొత్త ట్రాక్ ప్రారంభమవుతుంది (అత్తినత్తం, బిసానత్తం,



పొగురుపల్లె, కోటచెంబగిరి, కుప్పిగానిపల్లె, అగరం, కనమనపల్లె, గుండ్లసాగరం, నక్కనపల్లె, మల్దేపల్లె) ఏపీలోని కుప్పం రైల్వే స్టేషన్ వరకు ఉంటుంది. అయితే రైతులకు ఆ పెండింగ్ నష్టపరిహారం డబ్బులు విడుదల చేస్తే పనులు మరింత వేగవంతం అవుతాయి అంటున్నారు. ఏపీ నుంచి కర్ణాటక, తమిళనాడు వైపు కీలకమైన రైల్వే లైన్ ఇదే.

# బీజేపీ వ్యూహాత్మక మౌనమా...

విజయవాడ, ఫిబ్రవరి 6, భారత శక్తి ప్రతినిధి,

ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వంలో బిజెపి ఒక భాగస్వామి. కానీ తమ ప్రభుత్వంతో వైసీపీ చెడుగుడు ఆడుకుంటే ఎదుర్కోవడంలో పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం తిరుమల ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున దుమారం రేగింది. ఇంత పెద్ద గొడవ జరిగి కూటమి ప్రభుత్వాన్ని జగన్మోహన్ రెడ్డి టార్గెట్ చేసుకుంటే బిజెపి మొక్కుబడిగా స్పందిస్తోంది. అయితే అది తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రత గురించి అన్న విషయాన్ని గుర్తించుకోవాలి బిజెపి. హిందూ ధర్మ పరిరక్షణ విషయంలో బిజెపి కఠినంగా ఉంది. కానీ తిరుమల తిరుపతి దేవస్థానం ఇష్యూలో వైసిపి ఇంతలా గలాటా చేస్తుంటే బిజెపి ఎందుకు ప్రేక్షక పాత్ర పోషిస్తోంది? అనేది అందరి సందేహం. కోట్లాదిమంది హిందువులు ఆరాధించే తిరుమల స్వామి వారి పట్ల.. వైసీపీ ఎన్నో అపచారాలు చేసింది. ఆ ప్రభుత్వ హయాంలో తప్పిదాలు జరిగాయి. అదే సమయంలో కేంద్రంలో బిజెపి ఉంది. ఇప్పుడు కేంద్రంలో అధికారంలో కొనసాగడంతో పాటు ఏపీలో కూటమి భాగస్వామిగా ఉంది. అయినా సరే పట్టకుండా వ్యవహరిస్తుండడం చూస్తుంటే ఏదో ఒక అనుమానం కలుగుతోంది.వైసిపి హయాంలో నెయ్యిలో కల్తీ జరిగిందని నిర్ధారణ అయింది. కూటమి ఆరోపిస్తున్నట్లు జంతు కొవ్వు కలిసిందని తేలకపోయినా.. కల్తీ జరిగిందన్న విషయం ప్రత్యేక దర్యాప్తు బృందం తేల్చింది. ఇటువంటి సమయంలో వైసీపీ ప్రజల ముందు తలదించుకొని దోషిగా నిలబడాలి. ఆ పని చేయకపోగా తిరిగి ఎదురు దాడి చేస్తోంది. తమకూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎదురు దాడి చేస్తున్నా.. ఏపీ బీజేపీ నేతలు పెద్దగా స్పందించకపోవడం అనేది నిజంగా లోటు. జగన్మోహన్ రెడ్డి అన్యమతస్తుడని ఇదే బిజెపి చాలా సందర్భాల్లో ఆరోపణలు చేసింది. అటువంటి నేత పార్టీ ఇప్పుడు తిరుమలలో ఆటలాడుతుంటే.. ఆ పేరుతో రాజకీయ సంక్షోభం సృష్టిస్తుంటే బిజెపి ప్రేక్షక పాత్ర చాలా బాధాకరం.ఏపీ విషయంలో బిజెపి ఏదో ఒక వ్యూహంతో ఉన్నట్లు అర్థమవుతోంది. రాష్ట్రంలో మత రాజకీయాలు ముదిరితేనే బిజెపికి పట్టు లభిస్తుందనే ఆలోచనతోనా? ఆ వ్యూహంలో భాగంగానే జగన్మోహన్ రెడ్డిని పావుగా వాడుకుంటుందా? అందుకే జగన్ పట్ల మెతక వైఖరి ప్రదర్శిస్తోందా? అయితే బిజెపి మౌనంగా ఉండడం చూసి జగన్మోహన్ రెడ్డి తనకు అండగా ఉందన్న బ్రహ్మలోరిచ్చిపోతున్నారా? అనేది తెలియాల్సి ఉంది. అయితే బిజెపి హై కమాండ్ సూచనతోనే రాష్ట్ర బిజెపి నేతలు వైసిపి విషయంలో ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు అన్నది అనుమానం. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి విషయంలో బిజెపి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తోంది. కానీ అమరావతి, తిరుమల, పారిశ్రామిక పెట్టుబడులు, మెడికల్ కాలేజీల అంశాలపై అడ్డుపడుతుంటే.. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని గందరగోళంలో నడుతుంటే బిజెపి పట్టించుకోకపోవడం ఏపీ ప్రజల వద్ద ఆ పార్టీకి మైనస్ గా మారే అవకాశం ఉంది. వ్యూహం ఉండవచ్చు కానీ.. దానివల్ల ఈ రాష్ట్రానికి ప్రయోజనం ఉండాలి. బిజెపి రాజకీయాల ఉండాలి. ఇక తెలుసుకోవాల్సింది బిజెపియే?.

# ఒంటరి జంటల వీడియోలను రికార్డు..
# బ్లాక్ మెయిల్ చేస్తున్న ముఠా

విజయవాడ, ఫిబ్రవరి 6, భారత శక్తి ప్రతినిధి,

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఏకాంతంగా ఉండే జంటలను టార్గెట్‌గా చేసుకుంటున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒంటరి జంటల వీడియోలను రికార్డ్ చేస్తూ.. ఆ తర్వాత వారిని డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ముఠా సభ్యులు ఒకరికొకరు గొడవపడుతూ పోలీసులకు దొరికిపోయారు. వీరి సెల్‌ఫోన్లు పరిశీలిస్తే అనేక వీడియోలు బయటపడినట్లు తెలిసింది. దీంతో వీరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.ఈజీ మనీ.. సులభంగా డబ్బు సంపాదించే మార్గం ఎలా.. పని చేయకుండానే పైసలు సంపాదించటం ఎలా.. ఈ మధ్యకాలంలో ఈ తరహా ధోరణి ఎక్కువైపోయింది. ఈజీ మనీ కోసం ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు పాల్పడి సర్వం కోల్పోయేవారు కొందరైతే.. అక్రమ మార్గంలో డబ్బు సంపాదించేందుకు చెడు మార్గాలు ఎంచుకునే వారు మరికొందరు. మొదటి రకం వారితో సమాజానికి పెద్ద నష్టం లేకపోవచ్చు.. ఎందుకంటే వారికి సొంత నష్టమే తప్ప..పక్కోడికి పోయేదేమీ లేదు. కానీ అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలనుకునే వ్యక్తులతోనే అసలు సమస్య. అలాంటి ఘటనే ఎన్టీఆర్ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ వ్యవహారం గురించి తెలుసుకున్నవారు ఈ రకంగా కూడా డబ్బులు సంపాదిస్తారా అని విస్తుపోతున్నారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఈ మధ్య ఆకతాయిల ఆగడాలు శ్రుతిమించుతున్నా?యి. మద్యం మత్తులో నేరాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే ఓ కొత్త ముఠాను నందిగామ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ గ్యాంగ్ అరాచకాలు తెలుసుకున్న పోలీసులు.. షాక్ తిన్నారు. అయితే ఈ గ్యాంగ్ వ్యవహారం ఎవరో ఫిర్యాదు చేస్తే కాకుండా వారి స్వయంకృతాపరాధంతో బయటకు వచ్చింది. కొంతమంది యువకులు గొడవపడుతున్నట్లుగా పోలీసులకు సమాచారం అందింది. దీంతో అక్కడకు చేరుకున్న పోలీసులు ఆ యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని.. పరిశీలిస్తే పోలీసులు విస్తుపోయే వీడియోలు వెలుగు చూశాయి.మద్యానికి బానిసలుగా మారి.. ఈజీ మనీకి అలవాటు పడిన కొంతమంది యువకులు.. ఒంటరి జంటలను లక్ష్యంగా చేసుకుని అరాచకాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఖాళీ ప్రదేశాల్లో ఒంటరిగా ఉండే జంటలను గమనించటం.. వారిని దొంగచాటుగా వీడియోలు తీయటం మొదలుపెట్టిన ఈ ముఠా.. ఆ తర్వాత ఈ వీడియోలను చూపించి వారిని బ్లాక్ మెయిల్ చేసేవారు. వారి నుంచి డబ్బులు వసూలు చేసేవారు. పోలీసులు వీరి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని పరిశీలిస్తే.. ఫోన్లలో ఇలాంటి వీడియోలు లభ్యమయ్యాయి. చాలా మంది జంటల నుంచి ఈ రకంగా డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు.వాటాల పంపిణీలో గొడవలు రావటంతో రోడ్డుపై ఒకరికొకరు ఘర్షణకు దిగారు. ఈ సమయంలోనే పెట్రోలింగ్ డ్యూటీ నిర్వహిస్తున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఈ సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

===============

# శ్రీనివాసుడితో గేమ్స్..

తిరుమల, ఫిబ్రవరి 6, (తిరుమల లడ్డూ తయారీలో కల్తీ జరిగిందా? అన్నది పక్కన పెడితే భక్తుల మనోభావాలతో మాత్రం రాజకీయ నేతలు ఆటాడుకుంటున్నాయి. ఏడు కొండల వాడితో గేమ్స్ ఇప్పటి నుంచి కాదు దాదాపు ఏడాదిన్నర క్రితమే ప్రారంభమయింది. పాలకులయినా.. ప్రతిపక్షమయినా భక్తుల మనోభావాల పట్ల జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. రాజకీయ ప్రయోజనాలు నేడు వస్తాయి. లేకుంటే రావు. అంతే తప్ప కొన్ని వందల దశాబ్దాల నాటి చరిత్ర ఉన్న తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో మాత్రం పాలక, ప్రతిపక్షాలు భక్తులను పట్టించుకోకుండా రాజకీయ పరమావధిగానే ప్రయాణం చేస్తున్నాయి. ఒక రకంగా ఏడుకొండల వాడిని ఓట్లు తెచ్చి పెట్టే ఒక సాధనంగా భావిస్తున్నాయనుకోవచ్చు.నిజానికి సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. తిరుమల లడ్డూ కల్తీ విషయంలో ఎలాంటి వివాదాలు చేయవద్దని, ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినా సరే ఒకిరిని మించి మరొకరు ఈ లడ్డూ ప్రసాదం విషయంలో తప్పటడుగులు వేస్తున్నారు. ఈ వివాదాన్ని సిట్ ఛార్జిషీట్ తర్వాత వదిలేస్తే సరిపోయేది. కానీ దానిని పట్టుకుని లాగినంత మాత్రాన దక్కే ప్రయోజనం మాత్రం ఎవరికీ ఉండకపోవచ్చు. తిరుమల లడ్డూ తయారీ 350 ఏళ్లకు పైగానే సాగుతుంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ లడ్డూ తయారీలో మాత్రం కల్తీ చేయడానికి సాహసించవు. కావాలంటే వేరే మార్గంలో డబ్బులు దండుకునే మార్గం చూసి ఉండవచ్చు కానీ, భక్తులకు అందించే ప్రసాదంలో మాత్రం అటువంటి నీచ చర్యలకు ఎవరూ పాల్పడరు. చివరకు సరఫరా చేసే కంపెనీలు సయితం లాభాపేక్షతో పాటు ఆధ్యాత్మికతతో ఉంటాయన్నది వాస్తవం.?సుప్రీంకోర్టు స్వయంగా జోక్యం చేసుకుని, సీబీఐ పర్యవేక్షణలో సిట్ విచారణ జరుపుతుంటే, దానికి సమాంతరంగా రాష్ట్ర ప్రభుత్వం మరో విచారణ కమిటీని వేయడం అంటే దీనిని లాగేందుకే పాలక పక్షం సిద్ధమయింది. ?కల్తీ జరిగింది అనేది వాస్తవమే అని సిట్ చార్జిషీట్ లో పేర్కొంది. అది సింథటిక్ నెయ్యి అని, అందులో చుక్క పాలు గానీ మీగడ గానీ లేవని తేలింది. అదొక ఘోరమైన నేరం అనడంలో సందేహం లేదు. అయితే ఆ నేరస్తులను శిక్షించడానికి సిట్ నివేదిక సరిపోతుంది. మళ్లీ కమిటీ వేసి సుదీర్ఘంగా సాగదీయడమే పనిగా పాలకపక్షం పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. తిరుమలలో భక్తుల రద్దీ తగ్గలేదు. అంటే ప్రజలు నమ్మడం లేదనే అనుకోవాల్సిందని గుర్తుంచుకోవాలి. సిట్ నివేదిక ప్రకారం బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, అంతే తప్ప ఇక సాగదీయడం శ్రేయస్కరం కాదన్నది గుర్తుంచుకోవాలి.



================

# జగన్ మారినట్టేనా
## సామాన్యులకు దొరకని అపాయింట్ మెంట్

గుంటూరు, ఫిబ్రవరి 6, భారత శక్తి ప్రతినిధి,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని గుర్తించాలి. తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి వచ్చి కలసి ఫొటోలు దిగి స్టేటస్ గా పెట్టుకున్న వారికే పదవులు ఇవ్వకుండా గ్రామాల్లో ఎవరు నిజంగా కష్టపడుతున్నారు? ఎవరికి జనంలో బలం ఉందన్నది చూడాలి. అది తెలుసుకోవాలంటే కేవలం కోటరీమీదనో.. స్థానిక నాయకుల మీదనో ఆధారపడితే మళ్లీ చరిత్ర పునరావృతమవుతుంది. ఎందుకంటే నాడు జరిగిన తప్పులే మళ్లీ జరగకుండా ఉండాలంటే పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం పెరగాలని కోరుకుంటున్నారు. సుదూర ప్రాంతాల నుంచి జగన్ ను తాడేపల్లి కార్యాలయానికి కలవడానికి వచ్చిన వాళ్లకు ఇప్పటికీ జగన్ అపాయింట్ మెంట్ దొరకడం లేదు.జగన్ బయటకు వెళితే కార్యకర్తలు బాగానే వస్తున్నారు. వారు వస్తున్నది కూడా యాభై శాతం జగన్ మీద అభిమానం అయితే..మిగిలిన యాభై శాతం స్థానిక నాయకుల మీదన్న విషయం గుర్తుంచుకోవాలంటున్నారు. వైసీపీలో లో ఎప్పుడు నిజంగా కష్టపడే వాడికి ఫలితం దక్కేది ఎప్పుడంటూ సోషల్ మీడియా వేదికగా కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి నియోజకవర్గంలోనూ రెండు మూడు వర్గాలున్నాయి. మాజీ ఎంపీ వర్గం, మాజీ ఎమ్మెల్యే వర్గం, జగన్ కి వ్యక్తిగత పరిచయం అని చెప్పుకునే మరొక వర్గం ఇలా మూడు గ్రూపులుగా అన్ని గ్రామాల్లో విడిపోయి తమ వర్గాల వారికి పదవులు ఇప్పించుకోవడానికి తీవ్రంగానే ప్రయత్నిస్తున్నారుపార్టీ పదవుల నుంచి అన్నీ వారు చెప్పిన వారికే నాయకత్వం కూడా ఇస్తుండటంతో అసలైన, సిసలైన కార్యకర్త మాత్రం డీలా పడిపోయాడు. నియోజకవర్గ పదవులు వేసే క్రమంలో మూడు వర్గాల మధ్య విభేదాలు నెలకొన్నాయి. దీంతో మూడు గ్రూపులుగా విడిపోయి నియోజకవర్గాల్లో వైసీపీ కార్యకర్తలు క్రాస్ రోడ్స్ లో ఉన్నారు. జగన్ వచ్చినప్పుడు అందరూ కలసి కట్టుగా కనిపిస్తున్నా ఆ తర్వాత మాత్రం ఎవరికి వారే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎవరికి ఏ పదవి ఇవ్వాలని అనుకున్న దానికి ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారు. కార్యకర్తల అభీష్టాన్ని తెలుసుకొని ఇస్తే ప్రజాస్వామ్య బద్ధంగా ఎంపిక చేస్తే ఫలితం ఉంటుంది. అంతే తప్ప ఎవరో సిఫార్సుతో పదవులు ఇస్తే పార్టీ అధికారంలోకి రావడం కష్టమే. ఇప్పటికైనా జగన్ తెలుసుకోవాలి.

# జయలలిత ఆస్తులు వేలం

చెన్నై, ఫిబ్రవరి 6, ( భారత శక్తి ప్రతినిధి,

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత జయలలిత ఆస్తులపై ఆదాయ పన్ను శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పన్ను చెల్లించకపోతే ఆస్తులను వేలం వేస్తామని మద్రాస్ హైకోర్టుకు ఐటీ శాఖ వివరించింది. జయ ఆస్తులకు సంబంధించి ఐటీ శాఖకి సుమారు ఇరవై కోట్లు పన్ను చెల్లించాల్సి ఉంది. ఈ క్రమంలో జయ వారసులుగా ఉన్న దీప, దీపక్ ఇద్దరికి పన్ను చెల్లించాలని ఐటీ శాఖ నోటీసులు పంపించింది. ఐటీ శాఖ పంపించిన నోటీసులకు వ్యతిరేకంగా జయ మేనకోడలు దీప, మేనల్లుడు దీపక్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు.కాగా, జనవరి నెలాఖరు వరకు చెల్లించాల్సి ఉన్న ఆదాయపు పన్ను, ఆస్తి పన్ను సుమారు ఇరవై కోట్లకిపైగా ఉందని ఐటీ శాఖ అంచనా వేసింది. ఇప్పటివరకు కోటి పన్నెడు లక్షల వరకు మాత్రమే చెల్లించినట్టు ఐటీ అధికారులు కోర్టుకు తెలిపారు. అవినీతి కేసుకు సంబంధించి జయ ఆస్తులను సీజ్ చేశాం కాబట్టి ఆదాయపు పన్ను , ఆస్తి పన్ను చెల్లించకపోతే ఆ ఆస్తులను వేలం వేస్తామని కోర్టుకు ఐటీ శాఖ స్పష్టం చేసింది. మద్రాస్ హైకోర్టు తదుపరి విచారణను ఫిబ్రవరి 18వ తేదీకి వాయిదా వేసింది. జయలలిత చనిపోయిన మరుసటి రోజు నుంచి ఆస్తులు ఎవరికి దక్కాలన్న విషయంలో చాలా రోజులు వివాదం నడిచింది. అయితే ఆమె ఆస్తులు మేనల్లుడు, మేనకోడలికే చెల్లుతాయని కోర్టు ప్రకటించింది. దీంతో ఐటీ శాఖ ఇద్దరికి పన్ను చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది.

# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి: సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమసుందర్ రావు

పోరుమామిళ్ల, భారతశక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 6 :




విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ సుందర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ బాల వెంకటరెడ్డి అధ్యక్షతన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా వైష్ణవి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఆర్ వి రామకృష్ణ, వెంగమాంబ పాఠశాల కరస్పాండెంట్ , కళాశాల డైరెక్టర్ గుర్రపు పుల్లపు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య అనేది విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయించేదని, కావున ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు సోషల్ మీడియా కి బానిసలు అవ్వకుండా భవిష్యత్తులో తల్లిదండ్రులకు, చదువుకున్న విద్యా సంస్థలకి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టాలని తెలియజేశారు. కళాశాలలో టాపర్లుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు యాజమాన్యం సమక్షంలో అతిథులచే మెమెంటోలు బహుకరించడం జరిగింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థినీ విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పి.వి.మోహన్ రెడ్డి , ఓ. నాగరాజు , ఆర్. వెంకట రమణ , కళాశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మామిడి సుందరయ్య ను గెలిపించండి: సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు- నెమ్మాది వేంకటేశ్వర్లు



సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)ఫిబ్రవరి 6 :

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మామిడి సుందరయ్య ను అత్యధికమైన ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు వార్డు ఓటర్లను కోరారు. శుక్రవారం నాడు 7వ వార్డులో మామిడి సుందరయ్య గెలుపు కోసం ఇంటి ఇంటి ప్రచారం చేసారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ గతే 20 సవంత్సరముల నుండి పట్టణం లోని అన్ని రంగాలలో పని చేసే మార్కెట్ హమాలీ, మున్సిపల్, భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్ వర్కర్స్, ట్రాన్స్పోర్ట్ రంగం లో పని చేస్తున్న కార్మికులు సమస్యలపై నిరంతరం పోరాడుతున్నారని నెమ్మాది తెలిపారు. సూర్యాపేట పట్టణ మున్సిపల్ చివరి ప్రాంతాల్లో అభివృద్ధి జరగాలని, పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని పోరాడి సాధించుకున్న చరిత్ర సీపీఎం కి ఉందని నెమ్మాది తెలిపారు. ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న అభ్యర్థులను గెలిపిస్తే ఎర్రజెండా పేదల కోసం మరింత పని చేస్తారని నెమ్మాది తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలుగురిగోవిండ్, కృష్ణారెడ్డి, మామిడి సాగర్,లక్ష్మీ , వెంకన్న, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర తెలంగాణలో బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

కరీంనగర్, ఫిబ్రవరి 6, భారత శక్తి ప్రతినిధి,

ఉత్తర తెలంగాణలోని అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వంటి ఉమ్మడి జిల్లాల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం పతాక స్థాయికి చేరింది. గత అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను బట్టి చూస్తే, ఈ ప్రాంతంలో బీజేపీ బలంగా పుంజుకోగా, అధికార కాంగ్రెస్ తన పట్టును నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తోంది. అయితే, గత దశాబ్ద కాలంగా ఈ ప్రాంతంలో తిరుగులేని శక్తిగా ఉన్న బీఆర్ఎస్ ఇప్పుడు తీవ్రమైన నైరాశ్యంలో కనిపిస్తోంది. క్షేత్రస్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకత్వం ఇతర పార్టీల వైపు మొగ్గు చూపుతుండటం, కేసీఆర్ వంటి అగ్రనేతలు మున్సిపల్ ఎన్నికలపై పెద్దగా దృష్టి సారించకపోవడం వల్ల గులాబీ దళం డీలా పడినట్లు భావిస్తున్నారు. ఉత్తర తెలంగాణలోని ప్రధాన పట్టణాలు ఇప్పుడు ఎన్నికల రణక్షేత్రాలుగా మారాయి. ఈసారి ఎన్నికలు జరుగుతున్న మొత్తం 7 మున్సిపల్ కార్పొరేషన్లలో 5 కార్పొరేషన్లు కరీంనగర్, రామగుండం, నిజామాబాద్, మంచిర్యాల, కొత్తగూడెం ఈ ప్రాంతానికే చెందినవి కావడం విశేషం. వీటితో పాటు ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో సుమారు 35కు పైగా మున్సిపాలిటీలు ఉన్నాయి. ఈ పట్టణాల్లో పట్టు సాధించడం ద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికలకు పునాది వేసుకోవాలని అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ పావులు కదుపుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తర తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించి, కీలక మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. నిజామాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్‌గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వరంగల్ బాధ్యతలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా మున్సిపాలిటీలను క్లీన్ స్వీప్ చేయాలని కాంగ్రెస్ యోచిస్తోంది. మరోవైపు, బీజేపీ జాతీయ నాయకత్వం హిందుత్వ కార్డును బలంగా వాడుకుంటోంది. ఎంపీలు బండి సంజయ్ , ధర్మపురి అరవింద్ తమ నియోజకవర్గాల్లోని కార్పొరేషన్లను గెలవడం తమకు ప్రతిష్ఠాత్మకమని భావిస్తూ వార్డుల వారీగా పర్యటిస్తున్నారు. రెండు పార్టీలు హోరాహోరీగా పోరాడుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీలో మునుపటి జోష్ కనిపించడం లేదు. మాజీ మంత్రులు మరియు ఎమ్మెల్యేలు సొంత నియోజకవర్గాలకే పరిమితం కావడం, పార్టీ కార్యకర్తలకు భరోసా ఇచ్చే నాయకత్వం లోపించడం ఆ పార్టీని దెబ్బతీస్తోంది.

# బొగ్గు పరిమాణం కన్నా నాణ్యతే ముఖ్యం.! - వినియోగదారుల సంతృప్తే సింగరేణి లక్ష్యం - చీఫ్ విజిలెన్స్ అధికారి వెంకన్న జాదవ్

మణుగూరు, ఫిబ్రవరి 06 (భారతశక్తి): బొగ్గు పరిమాణం కంటే నాణ్యతే ముఖ్యమని ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) చీఫ్ విజిలెన్స్ అధికారి బి. వెంకన్న జాదవ్ అన్నారు. శుక్రవారం జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, జీఎం మార్కెటింగ్ అండ్ కో ఆర్డినేషన్ టి. శ్రీనివాస్, జీఎం( క్వాలిటీ) ఏ. రవి కుమార్, కొత్తగూడెం రీజియన్ జీఎం ( క్వాలిటీ) జే వెంకట రమణ, అన్ని గనుల ఉన్నత అధికారులతో బి. వెంకన్న జాదవ్ పవర్ పాయింట్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొగ్గు మార్కెట్లో వినియోగదారులు తమకు అవసరమైన నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగిస్తున్నారన్నారు. బొగ్గు పరిణామం కన్న బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు ప్రతి అధికారి, ఉద్యోగి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విధంగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తేనే సింగరేణి సంస్థకు భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు.



కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పాలసీ విధానం ద్వారా గతంలో బొగ్గు గనుల తవ్వకం కేవలం ప్రభుత్వ సంస్థలైన కోల్ ఇండియా సింగరేణి కాలరీస్ పరిధిలో ఉండేదన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం 2020 నుండి ప్రైవేటు సంస్థలకు కూడా బొగ్గు గనులను వేలం వేయడం ప్రారంభించిందని తెలిపారు. ప్రైవేటు సంస్థలు అధునాతన సాంకేతికతను ఉపయోగించి తక్కువ ఖర్చుతో బొగ్గును వెలికితీస్తున్నాయన్నారు. ప్రైవేటు కంపెనీలు తాము తీసిన బొగ్గును ఎవరికైనా, ఏ ధరకైనా అమ్ముకునే వెసులుబాటు ఉందన్నారు. ఇది సింగరేణికి నేరుగా మార్కెట్ పోటీని తెచ్చిపెట్టిందని తెలిపారు. సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, కోల్ ఇండియాలోని ఇతర అనుబంధ సంస్థలతో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా ఉందన్నారు. సింగరేణిలో ఒక టన్ను బొగ్గు ఉత్పత్తికి సగటున రూ. 3,400 నుండి రూ.4,000 వరకు ఖర్చవుతుండగా, వినియోగదారులకు నాణ్యతను బట్టి గ్రేడ్ సగటున రూ.4,800 పై చిలుకు ధరకు విక్రయిస్తున్నారన్నారు. మరోవైపు, కోల్ ఇండియాలో బొగ్గు నిల్వలు భూమికి తక్కువ లోతులో ఉండటం, ఓపెన్ కాస్ట్ గనులు ఎక్కువగా ఉండటం వల్ల, వారు టన్ను బొగ్గును సుమారు రూ.1,600 నుండి రూ.2,500 ప్రారంభ ధరలకే (గ్రేడ్‌ను బట్టి) అందించగలుగుతున్నారని తెలిపారు. ఈ భారీ ధరల వ్యత్యాసం కారణంగా, మార్కెట్‌లో సింగరేణి బొగ్గును కొనుగోలు చేయడానికి వినియోగదారులు కొంత వెనుకాడాల్సి వస్తోందని తెలిపారు. అంతర్జాతీయంగా అమెరికా, చైనా, ఐరోపా దేశాలు పర్యావరణ లక్ష్యాల కోసం బొగ్గు వాడకాన్ని తగ్గిస్తుండటంతో, ఇండోనేషియా, దక్షిణాఫ్రికా వంటి దేశాలు తమ బొగ్గును భారత్ వంటి దేశాలకు తక్కువ ధరకు విక్రయించడానికి సిద్ధపడుతున్నాయన్నారు. ఈ విదేశీ బొగ్గు దిగుమతుల నుండి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడం సింగరేణికి ప్రస్తుతం ఒక ప్రధాన సవాలుగా మారిందని తెలిపారు.

## బొగ్గు నాణ్యతకు తీసుకోవలసిన చర్యలు

బొగ్గుతో పాటు వచ్చే మట్టి, రాళ్లు కలవకుండా చూడాలి. లోడింగ్ పాయింట్ల వద్ద కఠినమైన తనిఖీలు చేపట్టాలి. గ్రేడ్ పడిపోకుండా మైనింగ్ దశలోనే జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే వినియోగదారులకు జి-13 కంటే ఎక్కువ నాణ్యతా గల బొగ్గును మాత్రమే సరఫరా చేసేలా చర్యలు చేపట్టలాని సూచించారు. బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు, మానవ వనరులను గరిష్ట స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం బి. శ్రీనివాస చారి, ఏఎస్ఓ డి. వెంకట రామరావు, ఏజీఎం (ఐఈడి) సిహెచ్. రాంబాబు, ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి పికేఓసి ఎం. రమేశ్, ప్రాజెక్ట్ అధికారి మణుగూరు ఓసి ఈ. శ్రీనివాస్, ఏజెంట్ కొండాపురం వేణు మాధవ్, డిజిఎం(పర్సనల్) ఎస్.రమేశ్, ఇతర ఉన్నత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ యేమినేని కి ఏ.పి.ఎం.పి.ఏ. నాయకుల నాయకుల పరామర్శ.

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 6:



ఇటీవల బైక్ ప్రమాదానికి గురై విజయవాడ లోని ఇంటి వద్ద వైద్య చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ ఎన్టీఆర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు యేమినేని వెంకటరమణ ను ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాళ్లూరి అనిల్ కుమార్,గుర్రం శ్రీనివాస్ మరియు నగర నాయకులు వీ . బంగారు రాజు, ఉప్పులూరి రవితేజ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం హితం కోసం అహర్నిశలు కృషి చేసే సీనియర్ జర్నలిస్ట్ రమణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# పవన్ ప్రచారం ఓట్లు వచ్చేనా

హైదరాబాద్, ఫిబ్రవరి 6, భారత శక్తి ప్రతినిధి,

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరపున ప్రచారం చేయడానికి పవన్ కళ్యాణ్ సిద్ధమవ్వడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పవన్ తో ప్రత్యేకంగా సమావేశం అయిన తెలంగాణ బీజేపీ చీఫ్ రామచంద్రరావు, కిషన్ రెడ్డి ఆయనను ప్రచారానికి ఒప్పించారు. ఒక జాతీయ పార్టీగా ఉన్న బీజేపీ, పక్క రాష్ట్రపు నాయకుడిని .. అదీ కూడా పోటీలో ఉన్న పార్టీ నేతను ప్రచారానికి ఆహ్వానించడంపై రాజకీయ వర్గాలు భిన్నంగా స్పందిస్తున్నాయి. తెలంగాణ బీజేపీలో బండి సంజయ్, ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి వంటి బలమైన నేతలు ఉన్నప్పటికీ.. పవన్ కళ్యాణ్‌ను రంగంలోకి దించడం వెనుక ఆ పార్టీ సొంత నాయకత్వంపై నమ్మకం కోల్పోయిందా? లేక ఇదొక వ్యూహాత్మక అడుగా? అనే చర్చ మొదలైంది. పొరుగు రాష్ట్ర నాయకులపై ఆధారపడటం వల్ల స్థానిక నేతల ప్రాధాన్యత తగ్గుతుందనే వాదన వినిపిస్తోంది. సెలబ్రిటీ ప్రచారకులు ఓట్లను ఎంతవరకు ప్రభావితం చేస్తారనేది ఎప్పుడూ ఒక మిస్టరీగానే ఉంది. గతంలో అనేక ఎన్నికల్లో సినీ గ్లామర్ ఉన్న నేతలు ప్రచారం చేసినా, అవి ఓట్లుగా మారుతాయా అంటే కచ్చితమైన సమాధానం లేదు. పవన్ కళ్యాణ్ విషయానికి వస్తే, ఆయనకు తెలంగాణలో యువతలో భారీ ఫాలోయింగ్ ఉంది. కానీ, ఆ ఫాలోయింగ్ బీజేపీ అభ్యర్థుల బాక్సుల్లో ఓట్లుగా మారుతుందా? లేక కేవలం సభలకు జనాలను రప్పించడానికే పరిమితమవుతుందా? అన్నది చూడాలి. గతంలో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో పవన్ మద్దతు బీజేపీకి కొంత ప్లస్ అయినప్పటికీ, అప్పట్లో ఉన్న పరిస్థితులు వేరు, ఇప్పుడున్న రాజకీయ సమీకరణాలు వేరు. తెలంగాణలో స్థానికత అనేది ఎప్పుడూ ఒక సున్నితమైన అంశం. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వంటి వారు ఇప్పటికే పవన్‌ను ఆంధ్ర నాయకుడు అని ముద్ర వేస్తూ విమర్శలు ఎక్కుపెట్టారు. పవన్ కళ్యాణ్ గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత చేసిన కొన్ని వ్యాఖ్యలను విపక్షాలు ఇప్పుడు అస్త్రాలుగా వాడుకుంటున్నాయి. ఇటీవల దిష్టి పేరుతో పవన్ చేసిన వ్యాఖ్యలనూ బయటకు తీస్తున్నారు. పొరుగు రాష్ట్రం నుంచి వచ్చి ఇక్కడ రాజకీయాలను శాసించాలని చూడటం తెలంగాణ ఆత్మగౌరవానికి దెబ్బ అనే వాదనను కాంగ్రెస్ బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తోంది. దీనిని ఎదుర్కోవడం బీజేపీ-జనసేనకి ఒక సవాలుగా మారనుంది. బీజేపీ వ్యూహం ప్రకారం.. నిజామాబాద్, వరంగల్ వంటి నగరాల్లో సెటిలర్ల ఓట్లు , యువత ఓట్లు కీలకం. ఈ వర్గాలను ఆకర్షించడంలో పవన్ కళ్యాణ్ ప్రభావం ఉంటుందని ఆ పార్టీ గట్టిగా నమ్ముతోంది. ఒక జాతీయ భావజాలం ఉన్నప్పుడు ప్రాంతీయ సరిహద్దులు అడ్డంకి కాదు అని బీజేపీ సమర్థించుకుంటోంది. అయినప్పటికీ, తెలంగాణ మట్టి వాసన తెలిసిన, ఇక్కడి సమస్యలపై పోరాడే సొంత నేత ప్రచారానికి నాయకత్వం వహిస్తే వచ్చే మైలేజ్ వేరుగా ఉంటుంది. కేవలం సెలబ్రిటీలపైనే ఆధారపడితే, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ డీలా పడే ప్రమాదం కూడా ఉంది. పవన్ కళ్యాణ్ ప్రచారం బీజేపీకి గ్లామర్ తీసుకురావచ్చు కానీ, అది కేవలం క్రౌడ్ పుల్లర్ గానే మిగిలిపోతుందా లేదా 'గేమ్ ఛేంజర్' గా మారుతుందా అనేది ఫలితాలే తేలుస్తాయి. రాజకీయాల్లో నేతలకు కావాల్సింది ప్రచారం కంటే ముఖ్యమైనది స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజలతో ఉన్న అనుబంధం. ఈ ఎన్నికలు అటు పవన్ కళ్యాణ్ క్రేజ్‌కు, ఇటు తెలంగాణ బీజేపీ నాయకత్వ పటిమకు ఒక అగ్నిపరీక్షగా నిలవనున్నాయి.

## సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నం

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తొందరపాటు నిర్ణయాలు తీసుకుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన మద్దతు తీసుకోవడం ఒక రకంగా గెలిచే మున్సిపాలిటీ ఫలితాలపై కూడా ఈ ప్రభావం చూపుతుందని అంటున్నారు. పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. అలాగే బీజేపీతో పొత్తుతో ఉన్నారు. అంత వరకూ ఓకే. కానీ ఆయన ఇటీవల చేసిన కామెంట్స్ ను ఇప్పుడు ఇతర పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకునే అవకాశాలున్నాయి. పవన్ కళ్యాణ్ పార్టీ జనసేనకు తెలంగాణలో క్యాడర్ లేదు. ఓటు బ్యాంకు కూడా లేదు. సినిమా అభిమానం వేరు. పవన్ ను అభిమానించే యువకులు సయితం తెలంగాణలో ఏదో ఒక పార్టీ పట్ల సానుకూలతతో ఉంటారు. అందులో బీజేపీ కూడా ఉండొచ్చు.గా ఇటీవల తూర్పు గోదావరి జిల్లాలో పవన్ కళ్యాణ్ ఇక్కడి కొబ్బరి తోటలు ఎండి పోవడానికి కారణం దిష్టి అని అన్నారు. రాష్ట్రం విడిపోవడానికి కోనసీమ పచ్చటి అందాలని, కోనసీమ కొబ్బరి చెట్లకు తెలంగాణ వారి దిష్టి తగిలిందన్న అర్థం వచ్చే రీతిలో వ్యాఖ్యానించారు. జనసేన, బీజేపీకి మద్దతిస్తుందని, పవన్ కళ్యాణ్ ఈ నెల 7, 8 తేదీల్లో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం చేస్తారని ప్రకటన వచ్చిన తర్వాత సోషల్ మీడియాలో ఆ వీడియోలను వైరల్ చేస్తున్నారు. సాక్షాత్తూ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా పవన్ అలాంటి వ్యాఖ్యలు చేసి ఇప్పుడు తెలంగాణ ప్రజల ఓట్ల కోసం రావడమేంటని అన్నారంటే మరొకసారి సెంటిమెంట్ ను రగిల్చే ప్రయత్నం చేసినట్లయింది. రాష్ట్రం విడిపోయినప్పుడు తాను తిండి తినలేదని, నిద్రపోలేదన్న పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను కూడా ప్రత్యర్థులు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. బీజేపీ తెలంగాణలో బలంగా ఉంది. గత పార్లమెంటు ఎన్నికలలో ఎనిమిది స్థానాల్లో గెలిచింది. అలాంటి బీజేపీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ వచ్చి ప్రచారం చేస్తే మున్సిపల్ ఎన్నికల్లో నష్టం వాటిల్లకతప్పదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. పట్టణాల్లో జరుగుతున్న ఈ ఎన్నికల్లో సెంటిమెంట్ అంతగా ఉండదని భావించి కమలం పార్టీ పవన్ ను రంగంలోకి దించినప్పటికీ సెంటిమెంట్ ను ప్రత్యర్థులు తీసుకెళితే తీవ్రంగా నష్టపోయే అవకాశముందన్న హెచ్చరికలు సొంత పార్టీ నేతల నుంచి వినిపిస్తుండటం విశేషం. బీజేపీ తన సొంత పంథాలోనే వెళితే మెరుగైన ఫలితాలు కనిపిస్తాయని, ఇలా ఏపీకి చెందిన నేతల సహకారం తీసుకుంటే లబ్ధి కంటే నష్టమే ఎక్కువని అంటున్నారు.



## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా 9వ వార్డు అభివృద్ధికే నా అంకితభావం: కొల్సిక్‌వార్ మాధవి--అరవింద్



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 06 (భారత శక్తి) భైంసా బంగారు తెలంగాణ నిర్మాణం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, 9వ వార్డు సర్వతోముఖాభివృద్ధే తన ఏకైక లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొల్సిక్‌వార్ మాధవి--అరవింద్ స్పష్టం చేశారు. బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడుతూ, ప్రజల మధ్యే ఉంటూ వార్డు సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

వార్డులో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రహదారులు, వీధిదీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. అనుభవం ఉన్న ప్రతినిధికి అవకాశం ఇస్తే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పాలన సాగిస్తోందని, అదే స్ఫూర్తితో తాను కూడా వార్డు ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ, తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సమన్వయ సమావేశం

రామచంద్రపురం, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 6:

రానున్న మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సంబంధించి ఈరోజు ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీలకు చెందిన మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాలు, అసిస్టెంట్ ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్ ఆబ్జర్వర్లు, మాస్టర్ ట్రైనర్లు, పోటీ చేస్తున్న అభ్యర్థులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశానికి ఆర్.సి.పురం డివిజన్ ఏసీపీ సీహెచ్ వై శ్రీనివాస్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. ఎన్నికలు శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన సూచనలు చేశారు. పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) నిబంధనలను పాటించాలన్నారు. ర్యాలీలు, ఊరేగింపులు చేసేవారు ముందస్తుగా పోలీసుల నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే డయల్ 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.

## ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకం: అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్.



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 06 (భారత శక్తి) మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమని అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ అన్నారు.

శుక్రవారం, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు రెండవ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వర్తించే అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శిక్షణలో, శిక్షకులు అందించే వివరాలను సమగ్రంగా తెలుసుకొని ఎన్నికల్లో విధుల్లో పాల్గొనాలని అన్నారు. సిబ్బందికి సమయపాలన క్రమశిక్షణ అత్యంత కీలకమని గుర్తు చేశారు. బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తించి, ఎన్నికల ప్రక్రియను మొత్తం దిగ్విజయంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీఈవో భోజన్న, ఎల్డీఎం రామ్ గోపాల్, శిక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 06 (భారత శక్తి) భైంసా కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (×ఖీఖ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. హరిత పిలుపునిచ్చారు.



శుక్రవారం భైంసా పట్టణంలోని కిష్టాపూర్ శివాజీ బీడీ సెంటర్‌లో ×ఖీఖ ఆధ్వర్యంలో సమ్మె పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా దేశ సంపదను, కార్మిక వర్గ శ్రమను చౌకగా దోచిపెడుతోందని విమర్శించారు. బీడీ పరిశ్రమను నాశనం చేసే విధంగా +ూ విధించడాన్ని తీవ్రంగా ఖండించారు. బీడీ కార్మికులకు నష్టం కలిగించే జూ్ూూ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, బీడీ కార్మికులందరికీ షరతుల్లేని జీవన భృతి అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.9,000 ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు లక్ష్మి, బేబీ, మీనా, విజయ, గంగాధర్, రాములు, భారతి, రుక్మ తదితరులు పాల్గొన్నారు.

## యల్.బి.ఆర్.సి.ఈ లో మూడవ రోజు అంతర్-రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమం

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 6:

కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న, మై భారత్ (మై భారత్) కార్యక్రమం భాగంగా లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యంలో అంతర్-రాష్ట్ర యువజన మార్పిడి కార్యక్రమం (ఇంటర్ - స్టేట్ యూత్ ఎక్స్ఛేంజి ప్రోగ్రామ్) (03-02-2026 నుండి 07-02-2026) ఐదు రోజుల పాటు జరుగనుంది.



మూడవ రోజు కార్యక్రమంలో ఫీల్డ్ విసిట్ గా కేరళ రాష్ట్ విద్యార్థులు విజయవాడ నందు ఉన్న కనకదుర్గ అమ్మవారి టెంపుల్, బాపు మ్యూజియం మరియు కొండపల్లి ఫోర్ట్ లను మరియు కొండపల్లి బొమ్మలను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో మై భారత్ జిల్లా యువ అధికారి శ్రీ సుంకర రాము గారు , మై భారత్ కోఆర్డినేటర్ వినోద్ గారు, యల్.బి.ఆర్.సి.ఈ కళాశాల అసిస్టెంట్ యన్.యస్.యస్. యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, శ్రీ.శీలం ఉమా మహేశ్వర రెడ్డి గారు మరియు కేరళ రాష్ట్ర విద్యార్థిని, విద్యార్థులు మరియు కళాశాల యన్.యస్.యస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ నూతన కమిటీ ఎన్నిక



కొండపాక ఫిబ్రవరి 6 (అవని విలేకరి)మండల పరిధిలోని దుద్దెడ గ్రామ ముస్లిం మైనారిటీ కమిటి ఎన్నికలు శుక్రవారం దుద్దెడ మసీద్ ఆవరణలో నిర్వహించారు.ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా ఎం.డి.మజీద్ పాషా,ఉపాధ్యక్షులు నయీమ్ పటేల్, అస్లాం జనరల్ సెక్రెటరీగా ఎం.డి.నవీద్, కోశాధికారిగా ఎం.డి.రఫీయుద్దీన్, సలహాదారులుగా ఎం.డి.జబ్బర్, మొయినుద్దీన్, హైమద్ లను సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాజీద్ పాషా మాట్లాడుతూ.. మైనార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి.నాసర్, ఎం.డీ.అజమ్, నూరొద్దీన్,సల్మాన్, మహమ్మద్ హుసేన్, అసద్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలింగ్ అధికారులు పూర్తి అవగాహనతో విధులు నిర్వర్తించాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన.

భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 06 (భారతశక్తి): జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. శుక్రవారం పాల్వంచలోని అనుబోస్ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు నియమితులైన పిఓ లు, ఏపీవోలు కు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో చిన్నపాటి తప్పిదం కూడా పెద్ద సమస్యలకు దారితీయవచ్చని తెలిపారు. అందువల్ల ప్రతి పోలింగ్ అధికారి పూర్తి అవగాహనతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు, అలాగే ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశను రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఓటింగ్ సామగ్రి నిర్వహణ, పోలింగ్ కేంద్రాల్లో శాంతిభద్రతలు, ఓటర్లకు కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో పారదర్శకత, నిష్పక్షపాతత్వం అత్యంత కీలకమని , ఎన్నికల కోడ్‌ను కఠినంగా పాటించాలని, ఎటువంటి అక్రమాలు లేదా అవకతవకలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో వివరించిన అంశాలను పూర్తిగా అవగాహన చేసుకుని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆమె తెలిపారు. శిక్షణ సందర్భంగా పోలింగ్ అధికారులు (పీ.ఓలు), అసిస్టెంట్ పోలింగ్ అధికారులు (ఏ.పి.ఓలు) వ్యక్తం చేసిన సందేహాలను జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ సవివరంగా నివృత్తి చేసి, ఎన్నికల నిర్వహణపై స్పష్టత కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కాపర్ కేబుల్స్ చోరీ కేసు ఛేదన.. నలుగురి అరెస్ట్ రూ.6 లక్షల విలువైన కేబుల్స్ స్వాధీనం

### -మరో కేసులో ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లు రికవరీ

కూకట్పల్లి, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 6:

కుకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కాపర్ కేబుల్స్ చోరీ కేసును చేదించమని కూకట్ పల్లి ఇన్ స్పెక్టర్ సుబ్బారావు తెలిపారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసి, సుమారు రూ.6 లక్షల విలువైన 500 కిలోల కాపర్ ఆర్మర్డ్ కేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు.



ఈనెల 4వ తేదీన ఐడీఎల్ చెరువు సమీపంలో ఉన్న మకుట త్రిపుర సైట్ వద్ద గుర్తుతెలియని వ్యక్తులు రాత్రివేళ ఏడు బండిళ్ల కాపర్ కేబుల్స్ దొంగతనం చేశారని సైట్ ఇంజినీర్ ఉల్లి కునాల్ కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా క్రైం నం.183/2026, సెక్షన్ 305 దీఛీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని ఇన్‌స్పెక్టర్ వివరించారు.

కాగా కేసు దర్యాప్తులో భాగంగా ఈ నెల 5వ తేదీన అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. మకుట త్రిపుర సైట్‌లో సెక్యూరిటీ సిబ్బందిగా పనిచేస్తూ ఈ చోరీకి పాల్పడినట్లు వారు ఒప్పుకున్నారని తెలిపారు. చోరీకి పాల్పడిన నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 500 కిలోల కాపర్ కేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు.

అరెస్టైన వారిలో లఖింద్ర బోరువా, అనుపమ్ గోగోయ్, నీతు దాస్, నబజ్యోతి దాస్ అని గుర్తించారు. వీరంతా అస్సాం రాష్ట్రానికి చెందినవారని, సెక్యూరిటీ ఉద్యోగాల కోసం హైదరాబాద్‌కు వచ్చి నివసిస్తున్నారని తెలిపారు. దురలబాట్ల కారణంగా సులభంగా డబ్బు సంపాదించాలని చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు.

మరో కేసులో రికవరీ..

ఇంకో కేసులో మహమ్మద్ సల్మాన్ అనే నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, డిసెంబరు నెలలో మూసాపేట అంజనేయ నగర్ ప్రాంతంలో ఒక ద్విచక్ర వాహనం, ఐదు రోజుల క్రితం వినావి హాస్టల్ వద్ద రెండు సెల్‌ఫోన్లు దొంగిలించినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకున్నామని ఇన్ స్పెక్టర్ తెలిపారు. నిందితులందరినీ కోర్టులో హాజరుపరిచామని తెలిపారు.

ప్రజలకు సూచనలు..

సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకునే ముందు వారి పూర్తి వివరాలు, గుర్తింపు పత్రాలు పరిశీలించి భద్రపరుచుకోవాలని కుకట్పల్లి పోలీసులు ప్రజలకు సూచించారు.

## ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవ దృక్పథం కలిగి ఉండాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06( భారత శక్తి ): ఎన్ఎస్ఎస్ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు సేవా దృక్పథం కలిగి ఉండాలని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. రాజశేఖరం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కంబాలపల్లి గ్రామంలో మహబూబాద్ ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో వాలంటీర్లు క్రమశిక్షణ గ్రామానికి శ్రేష్టమైన సేవలు అందించాలని అదేవిధంగా పలు విషయాల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా దృక్పధాన్ని అలవర్చుకొని ఉత్తమ వాలంటరీగా జిల్లా స్థాయిలో ఎంపిక కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అవరణంలో గ్రామ సర్పంచ్ చీరిక వసంత ఉపేందర్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాకన్న, పంచాయతీ సెక్రటరీ మయూరి, నేత్ర స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, పిజెఆర్ కన్స్ట్రక్షన్ జైపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చీరక వేణు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత షణ్ముఖరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అన్నపూర్ణ, ఎం వినోద, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి: కలెక్టర్ జితేష్.వి.పాటిల్

## యువత అన్ని రంగాల్లో ముందుండేలా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది: ఎస్పీ రోహిత్ రాజు

## -నూతనంగా నిర్మించిన క్రీడా మైదానంలో సిఎం కప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ





భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 06 (భారతశక్తి): ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని కలెక్టర్ జితేష్.వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజులు అన్నారు. చర్ల మండలం పూజారి గూడెం శివార్లలో ఎస్ సిఏ ( స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్) నిధుల సహకారంతో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమైన క్రీడా మైదానంలో సిఎం కప్ ప్రారంభోత్సవానికి శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చర్ల మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో 75 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించబడిన క్రీడామైదానంలో ఈ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని యువ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొననున్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, క్యారమ్స్, బ్యాడ్మింటన్ పోటీలలో భద్రాచలం డివిజన్లోని క్రీడాకారులు ఉత్సాహంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ మాట్లాడుతూ క్రీడల పట్ల మక్కువ ఉన్న ఏజెన్సీ ప్రాంత యువత తమ ప్రతిభను చాటుకోవడానికి ఈ క్రీడా పోటీలు మంచి అవకాశమని తెలిపారు. ఇప్పటికే భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో తమ సత్తాను చాటుకుంటున్నారని, ఇంకా ఎంతో మంది క్రీడాకారులు ఈ ప్రాంతం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చర్ల సిఐ రాజు వర్మ కృషితోనే ఈ క్రీడామైదానం త్వరగా క్రీడాకారులకు అందుబాటులోకి వచ్చిందని, ఆయన కృషికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అన్ని రంగాల్లో రాణించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే మారుమూల గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఇక ముందు కూడా ఏజెన్సీ ప్రాంతవాసుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలను అందించడంలో ఇతర శాఖల సమన్వయంతో పోలీస్ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో చర్ల సీఐ రాజువర్మ నిరంతర కృషితోనే ఈ మైదానం త్వరితగతిన మన ముందుకు వచ్చిందని తెలిపారు. భద్రాచలం డివిజన్లోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ సెక్రటరీ పరందామయ్య రెడ్డి, చర్ల సిఐ రాజువర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిమ్మ సోడా తాగి.. లక్ష రూపాయల సాయం చేసిన జగ్గారెడ్డి



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 6:

సదాశివపేటలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తనదైన శైలిలో ఉదారత చాటుకున్నారు. గురువారం పట్టణంలో పర్యటిస్తున్న ఆయన, రోడ్డు పక్కన నిమ్మ సోడా అమ్ముతున్న ఒక మహిళ కష్టాన్ని చూసి చలించిపోయారు. ఆమెతో ముచ్చటించి, వ్యాపార అభివృద్ధి కోసం అక్కడికక్కడే లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆమె పరిస్థితిని అడిగి తెలుసుకున్న క్రమంలో, కొత్త సోడా మెషిన్ కొనుక్కుంటే ఎండాకాలంలో రోజుకు మూడు వేల రూపాయల వరకు సంపాదన వస్తుందని ఆ మహిళ తెలిపింది. దీంతో జగ్గారెడ్డి వెంటనే తన జేబులోంచి లక్ష రూపాయలు తీసి ఆమెకు అందజేశారు. “ఆ దేవుడు ఆదేశించాడు, అందుకే నేను ఇట్లా నడుచుకుంటూ వచ్చి నీకు సాయం చేస్తున్నా. ఈ డబ్బుతో మంచి మెషిన్ కొనుక్కొని వ్యాపారం వృద్ధి చేసుకో” అని ఆమెకు ధైర్యం చెప్పారు. కష్టాల్లో ఉన్నవారిని చూడగానే స్పందించే గుణం తన తల్లిదండ్రుల నుంచి వచ్చిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఊహించని విధంగా అందిన ఈ భారీ సాయానికి ఆ మహిళ సంతోషంతో జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే ఒక్కో వార్డుకు 8 కోట్ల రూపాయలతో అభివృద్ధి

## సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జయా చైతన్యరెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 6 :

సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుంది. ఒక వైపు జగ్గారెడ్డి అభ్యర్థులకు, నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తుంటే మరో వైపు జగ్గారెడ్డి కూతురు యూత్ కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ జయా రెడ్డి ఇంటిటి ప్రచారం తో సంగారెడ్డి పట్టణాన్ని చుట్టేస్తున్నారు. ఇంకోవైపు డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఉదయం నుండి రాత్రి వరకు అందుబాటులో ఉంటూ ప్రచారాన్ని ముందుకు నడిపిస్తున్నారు. జయా చైతన్య రెడ్డి శుక్రవారం సంగారెడ్డి పట్టణం లో ని 1 ,2,3 వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటిటికి వెళ్లి అందరినీ పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జయా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, మీ గల్లీ లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. జగ్గారెడ్డి లాంటి నాయకుడు చాలా అరుదుగా ఉంటారని, అంతటి నాయకుడు మీకు అండగా ఉన్నాడని, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి ఆదరించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పట్టణం లో 17 వ వార్డు తో పాటు సదాశివపేట పట్టణం లోని ఒకటవ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రానున్న మూడు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, ప్రజలు ఆలోచించి ఓటేయాలని సూచించారు.

# సాధారణ ప్రసవాలకు గర్భిణీ స్త్రీలను ప్రోత్సాహించాలి

## ప్రవేట్ హాస్పిటల్స్ ను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



మణుగూరు, ఫిబ్రవరి 06 (భారతశక్తి): గర్భిణి స్త్రీలను సాధారణ ప్రసవాలకు ప్రోత్సాహించాలని ప్రవేట్ హాస్పిటల్స్ వైద్యులకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని స్ప్రింగ్ మ్యాటర్నిటీ హాస్పిటల్, సాయి మమతా జనరల్ హాస్పిటల్స్ ను ఆయన పరిశీలించారు. హాస్పిటల్స్ లోని పేషంట్లకు అందిస్తున్న చికిత్స, పనితీరును పర్యవేక్షించారు. హాస్పిటల్స్ లో ఎఫ్- ఫారమ్ ఆడిట్ నిర్వహించి, సంబంధిత రికార్డుల నిర్వహణను పరిశీలించారు. గర్భిణీ మహిళలను సాధారణ ప్రసవం వైపు ప్రోత్సహించాలని డాక్టర్ లకు సూచించారు. అలాగే సాధారణ ప్రసవం ప్రయోజనాలపై అవగాహన కల్పించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోగుల భద్రత, శుభ్రత ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ ఆరోగ్య శాఖతో సమన్వయం పాటిస్తూ, నాణ్యమైన నైతిక వైద్య సేవలు ప్రజలకు అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో మణుగూరు పిహెచ్ సి మెడికల్ అధికారి నిశాంత్ రావు, మోహన్ డిపిఎమ్ఓ గొంది వెంకటేశ్వర్లు హెచ్ఈఓ పరంగని హెచ్ఈ తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో యువకుడి హత్య, నిందితుడిని అరెస్ట్




బొల్లారం, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 6:

మద్యం మత్తులో మొదలైన గొడవ, పాత కక్ష చివరకు ఒక యువకుడి ప్రాణం తీసింది. ఖాజిపల్లి గ్రామం, జీఎంఆర్ కాలనీ ప్రాంతంలో కలకలం రేపిన ఈ హత్య కేసును ఐడీఏ బొల్లారం పోలీసులు కేవలం రెండు రోజుల్లోనే ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేశారు. ఐడిఏ బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నేపాల్‌కు చెందిన దీపన్ తప (26) అనే యువకుడు ఈ నెల 4వ తేదీన ఖాజిపల్లి గ్రామం జీఎంఆర్ కాలనీ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో తీవ్ర రక్తస్రావంతో శవమై కనిపించాడని తెలిపారు.

స్థానికులు ఇచ్చిన సమాచారంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు దర్యాప్తు లో అమీన్‌పూర్ డీఐ సత్యనారాయణ, పటాన్‌చెరు డీఐ రాజు, సిబ్బంది సాంకేతిక ఆధారాల సాయంతో గొల్లగూడెంకు చెందిన వరకంటి దిలీప్ (26)ను నిందితుడిగా గుర్తించి, శుక్రవారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడు దిలీప్, మృతుడు దీపన్ తప గతంలో స్నేహితులని, మద్యం తాగే సమయంలో జరిగిన గొడవ కారణంగా దీపన్ పై దిలీప్ పగ పెంచుకున్నాడని విచారణలో తేలింది.

ఈ నెల 3వ తేదీ రాత్రి, మద్యం తాగుదామని దీపన్‌ను నమ్మించిన దిలీప్ తన స్కూటీపై నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరూ కలిసి మద్యం సేవించిన తర్వాత, దీపన్ మత్తులోకి జారుకోగానే దిలీప్ ముందస్తు పథకం ప్రకారం రాయితో తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా మృతుడి ఫోన్‌ను దారిలో విసిరేసి అక్కడి నుంచి పారిపోయాడని తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

# రాజకీయంలో ఆలోచన కంటే గెలుపే ముఖ్యం

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 6:

రాజకీయంలో ఆలోచనల కంటే గెలవడమే ఎంతో ముఖ్యమని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం సదాశివపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సదాశివపేట మున్సిపాలిటీలో 26 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని సూచించారు. వార్డులను గెలిపించుకుంటే వార్డుల అభివృద్ధికి సంబంధించిన నిధులను సీఎంతో మాట్లాడి నేను తీసుకువస్తానని భరోసా కల్పించారు. పార్టీ అభ్యర్థుల విజయానికి కష్టపడి కృషి చేయాలన్నారు. మున్సిపాలిటీకి నేరుగా మంజీరా నుంచి సదాశివపేటకు నీరు అందించేలా మంజీరా నీటి పథకం 200 కోట్లు నిధులు ఇవ్వాలని సీఎంను అడుగుతానన్నారు. మంజీరా నీరే కాకుండా ప్రతి వార్డులో రోడ్లు మురుగునీటి వ్యవస్థ మహిళా సంఘాలకు భవనాలు కమిటీ హాల్ల ను సైతం తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు. జగ్గారెడ్డి మాట ఇస్తే సీఎం రేవంత్ రెడ్డి సైతం ఓకే అంటాడని ధీమా వ్యక్తం చేశారు. తన మాటకు అంతటి విలువ ఉందని నాయకులకు సూచించారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థులు గెలవలేని వార్డులకు నిధులు ఇవ్వాలని అడగలేనన్నారు. గెలిపించడం మీ బాధ్యత నిధులు తీసుకురావడం నా వంతు అని పార్టీ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. 26 వార్డులు లక్ష్యంగా ప్రచారాన్ని చేపట్టాలన్నారు. పార్టీలో ఉంటూ అభ్యర్థుల ఓటమికి కారకులైన వారిని నా దగ్గరకు రానివ్వనని వాళ్ల సంగతి చూస్తానని ఈ సందర్భంగా జగ్గారెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఆశీర్వదిస్తే.. అభివృద్ధికి కృషి చేస్తా: కాంగ్రెస్ అభ్యర్థి భూక్యా రూప్లి శ్రీనివాస్ నాయక్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06 (భారత శక్తి): తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని 10 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి భూక్యా రూప్లి శ్రీనివాస్ నాయక్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ 500 మంది కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి భూక్యా రూప్లి మాట్లాడుతూ వార్డు ప్రజలు తనని ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధితో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తనవంతు నిస్వార్ధ సేవలు అందిస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూస్తాను. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ హరినాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామచందర్, రవి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 06 (భారత శక్తి) బైంసా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ రియాజ్ మరియు ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



బైంసా పట్టణంలోని పలు వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహిశీచి కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంది ఇక్కడ కూడా అధికార పార్టీకి ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఇక్కడ జరగలేదని ఈ సమస్యను మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి వివరించడం జరిగింది అని అన్నారు. తొందరలోనే బైంసా పట్టణానికి పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేపిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అంటే నీ పేదోడు ప్రభుత్వమని పేద ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాటి నుండి ఎన్నో రోజుల నుంచి ఉన్న నూతన రేషన్ కార్డులను మంజూరు చేసింది అని అలాగే 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు కూడా అందిస్తుందని అన్నారు. అధికార పార్టీకి ఓటు వేసిగెలిపించి బైంసా పట్టణాన్ని ఇంకా మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్దాం అని అన్నారు.

# గీతం స్కాలర్ జి.రాంబాబుకు పీహెచ్.డీ

సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 6 :

ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి రాంబాబు గుగులోతును డాక్టరేట్ వరించింది. 'సంభావ్య క్యాన్సర్ నిరోధక, సూక్ష్మజీవుల నిరోధక కారకాలుగా అజాహెటెరోసైకిల్ కలిగిన ఫార్మకోఫోర్ల రూపకల్పన, సంశ్లేషణ'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అధ్యయనం ట్యూబులిన్ పై కోల్చిసిన్-బైండింగ్ సైట్ ను నిరోధించే నూతన మైక్రోట్యూబ్యూల్-టార్గెటింగ్ ఏజెంట్ల రూపకల్పన, సంశ్లేషణపై దృష్టి పెట్టినట్టు తెలియజేశారు. ఇది ఇప్పటికే ఉన్న క్యాన్సర్ వ్యతిరేక చికిత్సలతో సంబంధం ఉన్న ఔషధ నిరోధకత, విషాన్ని అధిగమించడానికి ఒక ఆశాజనక వ్యూహంగా పేర్కొన్నారు. ఈ అధ్యయనంలో సహజ ఫార్మకోఫోర్లచే ప్రేరణ పొందిన వినూత్నమైన పైరోలిడినిల్ బైంజైలమైన్ ఉత్పన్నాల అభివృద్ధి, జీవసంబంధమైన మూల్యాంకనం ఉంటుందని, ఇవి క్యాన్సర్ వ్యతిరేక సామర్థ్యాన్ని, ఔషధ పనితీరును పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయన్నారు. క్యాన్సర్ చికిత్స కోసం కొత్త సీస అణువుల ఆవిష్కరణకు ఈ పరిశోధన గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నట్టు



తెలిపారు. డాక్టర్ రాంబాబు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సేవకు సంతృప్తి - కృషికి గుర్తింపు: జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 06 (భారత శక్తి) 42 ఏళ్ల సుదీర్ఘ సేవల అనంతరం నేడు పదవి విరమణ పొందుతున్న హోం గార్డు ఎస్కే కలీం(ఎ+ 359)ను, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు.



ఈ సందర్భంగా జిల్లా ఎస్ పి మాట్లాడుతూ 1984 సంవత్సరంలో హోం గార్డుగా పోలీసు శాఖలో చేరిన ఎస్కే కలీం, 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు అంకితభావంతో సేవలు అందించి ఈరోజు పదవీ విరమణ చేశారు. ఎస్కే కలీం, పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడుతూ, విధి నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, బాధ్యతాయుత సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే వారి ఆరోగ్యం, కుటుంబ పరిస్థితి గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో మంచి ఆరోగ్యం, శాంతియుత జీవితం గడపాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి(అడ్మిన్), ఏవో యూనుస్ అలీ, ఆర్ ఐ శేఖర్, ఏ ఆర్.ఎస్ఐ ఉన్నారు.

# కాంగ్రెస్ బలం కార్యకర్తల... నేతల వ్యాఖ్య

## బోథ్ ఇన్‌చార్జ్‌కు ఘన సన్మానం

ఆదిలాబాద్ జిల్లా, ఫిబ్రవరి 06 (భారత శక్తి ):

కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నెరడిగొండ మండలంలోని ఆడే గజేందర్ నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజకీయ ప్రాధాన్యత కలిగిన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బూత్ ఇన్‌చార్జ్‌ను బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జల్కే పాండురంగ్‌తో పాటు పార్టీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అదేవిధంగా ఇటీవల నూతనంగా బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్‌గా ఎన్నికైన జల్కే పాండురంగ్‌ను ఆడే గజేందర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీపై ప్రజల నమ్మకం రోజు రోజుకు పెరుగుతుండటం శుభ సూచకమని తెలిపారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలపడుతోందని, రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ మరింత దూకుడుగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

కార్యకర్తల కష్టం, నాయకుల సమన్వయమే కాంగ్రెస్ పార్టీ విజయానికి పునాదిగా నిలుస్తుందని అన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బలం, కార్యకర్తలే ఆయుధమని, ప్రజా సంక్షేమమే పార్టీ రాజకీయ లక్ష్యమని నేతలు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.


అంతకుముందు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులను కూడా ఆడే గజేందర్ శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల స్థాయి నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బైంసా మున్సిపల్ ఎన్నికల్లో మజ్లిస్ విజయమే లక్ష్యం: ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 06 (భారత శక్తి) భైంసా మున్సిపల్ ఎన్నికల్లో మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎంఐఎం) అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పట్టణంలో మజ్లిస్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి పార్టీ అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపీ బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ ముఖ్య



అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా టౌన్ యూత్ అధ్యక్షులు, వార్డు నెంబర్--2 మజ్లిస్ అభ్యర్థి మహ్మద్ ఆమిర్ అహ్మద్ మాట్లాడుతూ, మజ్లిస్ పాలనలో చేపట్టిన పది ముఖ్య అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే టౌన్ జనరల్ సెక్రటరీ, వార్డు నెంబర్--21 అభ్యర్థి మహ్మద్ అబ్దుల్ మజీద్ తన ఉత్సాహభరిత ప్రసంగంలో ప్రత్యర్థులపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ ముస్లిం యువత ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.

పట్టణ అధ్యక్షుడు ఫైజుల్లా ఖాన్ మాట్లాడుతూ, మజ్లిస్ హయాంలో భైంసాలో జరిగిన అనేక అభివృద్ధి పనులను వివరించారు. ప్రతి ఎన్నికల సమయంలో ముస్లింల ఐక్యతను భంగపర్చే ప్రయత్నాలు జరుగుతాయని, అయితే అవన్నీ విఫలమవుతాయని ఆయన అన్నారు. వార్డు నెంబర్--20 మజ్లిస్ అభ్యర్థి, భైంసా మాజీ మున్సిపల్ చైర్మన్, ఎంఐఎం నిర్మల్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ జబీర్ అహ్మద్ మాట్లాడుతూ, ఈ మున్సిపల్ ఎన్నికలు మజ్లిస్ ఆకుపచ్చ జెండా మరియు బీజేపీ కాషాయ జెండా మధ్య జరుగుతున్న కీలక పోరాటమని పేర్కొన్నారు. గత నాలుగు పర్యాయాలు మజ్లిస్ మున్సిపాలిటీని పాలించిందని గుర్తు చేస్తూ, ఈసారి కూడా "ఐదోసారి మజ్లిస్" నినాదంతో ప్రజలు మజ్లిస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం మాట్లాడిన బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ, భైంసా మున్సిపల్ ఎన్నికల్లో మజ్లిస్ అభ్యర్థుల వివరాలను వెల్లడించారు. భైంసా పీఠం కైవాసం చేసుకుంటామంటున్న భాజపా 12 వార్డుల్లో తమ అభ్యర్థులను నిలపడం కాంగ్రెస్ భాజపాల చీకటి ఒప్పందానికి నిదర్శనం అన్నారు భైంసాలో ఎంఐఎం గెలుపును ఎవరు అడ్డుకోలేరాని 18 స్థానాల్లో గెలుపు ఖాయమన్నారు అంతకుముందు పుర మాజీ చైర్మన్ జాబీర్ అహ్మద్ స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్. లపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మహిళా కోటాలో మూడు దళిత మహిళలకు మజ్లిస్ టికెట్లు ఇవ్వడం నిజమైన సెక్యులరిజానికి నిదర్శనమని ఆయన అన్నారు. గత పదేళ్లలో మజ్లిస్ పాలనలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ఇందులో బీఫ్ మార్కెట్, హిందూ--ముస్లిం శ్మశానవాటికలు, షాపింగ్ కాంప్లెక్సులు, రేషన్ కార్డులు, మరుగుదొడ్ల నిర్మాణం, ముస్లిం ఫంక్షన్ హాళ్లు, జంక్షన్ల అభివృద్ధి, ఇందిరమ్మ ఇళ్లు, గ్యాస్ కనెక్షన్లు, స్కాలర్‌షిప్‌లు, అండర్ డ్రైనేజ్ వ్యవస్థ వంటి అనేక కార్యక్రమాలు ఉన్నాయని వివరించారు. భైంసాలో ముస్లింల ఐక్యత సీసపు పూత పూసిన బలమైన కోటలాంటిదని, దానిని ఎలాంటి విభజన శక్తులు, కపట శక్తులు కూడా విచ్ఛిన్నం చేయలేవని ఓవైసీ స్పష్టం చేశారు. ఐక్యతను చెడగొట్టే వారిని చరిత్రలోని మీర్ సాదిక్, మీర్ జాఫర్‌లతో పోలుస్తూ, అయినప్పటికీ మజ్లిస్ విశాల హృదయంతో అందరినీ కలుపుకుపోతుందని ఆయన అన్నారు. నిర్మల్ లో వైయస్సార్ నగర్ లో అసదుద్దీన్ ఓవైసీ. ప్రచారం చేశారు పార్టీ నిర్మల్ అధ్యక్షుడు అజీమ్ బిన్ యహియా. ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముజఫర్ జాబిర్ అహ్మద్ పాల్టీ అభ్యర్థులు పాల్గొన్నారు.

# సినిమా

## అదే నా ప్యాషన్



వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన చిత్రం 'శ్రీ చిదంబరం గారు'. వినయ్ రత్నం దర్శకత్వం వహించాడు. చింతా వర లక్ష్మి సమర్పణలో చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణా రెడ్డి నిర్మించారు. తాజాగా నిర్వహించిన మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఎంఎం కీరవాణి, ఆనంద్‌దేవరకొండ, టాలీవుడ్ నటి నిహారిక కొణిదెల కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమా టీమ్‌పై ప్రశంసలు కురిపించారు. డైరెక్టర్‌తో పాటు నటులను కొనియాడారు. మరి ముఖ్యంగా నిర్మాతలను ఉద్దేశించి మాట్లాడారు. 'మూవీ నిర్మించడం అనేది అంత సులభం కాదు. కమిటీ కుర్రోళ్లు లాంటి చిత్రం నా వీపు మీద వేసుకున్నందుకు.. ఒక నిర్మాతకు ఉండే స్ట్రెస్ ఎలాంటిదో నాకు కూడా తెలుసు. మనసు లోతుల్లో నుంచి పుట్టిన కథలే గొప్పవి. మీలాంటి వాళ్లు ఇండస్ట్రీలోకి వస్తేనే సినిమా ఊపిరి తీసుకుంటుందని నా నమ్మం. ఎవరికైనా సరే మొదటి సినిమా ఫీలింగ్ అనేది లైఫ్‌లో ఎప్పటికీ రాదు. నేను ఈ ఇండస్ట్రీలో ఉన్నాను అంటే కచ్చితంగా నా ఫ్యామిలీ కారణమే. వారి వల్లనే సినిమాలోకి వచ్చాను. చిన్నప్పటి నుంచి మూవీ అంటే నాకు ప్యాషన్‌గా మారిపోయింది' అంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది.

## గ్లామర్ ట్రీట్

'గుప్పెడంత మనసు'తో ఎంతోమంది అభిమానుల్ని సంపాదించుకుంది నటి జ్యోతి రాయ్. ఇందులో జగతిగా ఆమె యాక్టింగ్ చూసి ఆడియన్స్ ఫిదా అయిపోయారు. అయితే ఈ సీరియల్‌కి మధ్యలోనే గుడ్‌బై చెప్పి సినిమాలు, వెబ్ సిరీస్‌లతో బిజీ అయిపోయింది. ఈ భామ నటించిన కిల్లర్ సినిమా త్వరలోనే రిలీజ్ కాబోతుంది. ఇప్పటికే ఈ మూవీ గ్లింప్స్ రిలీజ్ చేయగా.. జ్యోతిరాయ్ తన మాస్ లుక్ తో అదరగొట్టింది. సూపర్ షీ క్యారెక్టర్‌లో వావ్ అనిపించింది. ఇక మోడ్రన్ డ్రెస్సులతో పాటు చీర కట్టులో కూడా తన గ్లామర్ డోస్ తో కుర్రాళ్లకు పిచ్చెక్కిస్తోంది. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో అందాల గాలం వేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా గ్రీన్ శారీలో ఎదపై టాటూ చూపిస్తూ ఫొటోలకి పోజులిచ్చింది. ముదురు ఆకుపచ్చ రంగు చీరతో ట్రెడిషన్ లుక్‌లో మెరిసిపోతూ క్లాసిక్‌టచ్ ఇచ్చింది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.



## వేధింపులు తట్టుకోలేకపోతున్న




కోలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రవీనా రవి. 'ఒరు కిడైయిన్ కరుణై మను' చిత్రంతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది ఆ తర్వాత లవ్ టుడే, మామన్నన్ వంటి మూవీలతో అలరించింది. అంతేకాకుండా ఆమె పాపులర్ డబ్బింగ్ ఆర్టిస్ట్ కూడా. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ వంటి సినిమాలకు తన వాయిస్ ఇచ్చింది. నయనతార, త్రిష,నిధి అగర్వాల్, మాళవిక మోహన్, శ్రీనిధి శెట్టి, అమలా పాల్, రాశీ ఖన్నా, కాజల్ అగర్వాల్, సమంత వంటి స్టార్ హీరోయిన్లకు వివిధ భాషల్లో డబ్బింగ్ చెప్పింది. అయితే తాజాగా రవీనా తన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేస్తూ ఆవేదన వ్యక్తం చేసింది. తనను గత మూడేండ్లుగా వేధిస్తున్న ఓ వ్యక్తి గురించి చెబుతూ ఎమోషనల్‌అయ్యింది. తనతోపాటు తన కుటుంబ సభ్యులను, సన్నిహితులను వేధిస్తున్నాడని అతడి నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ఇన్ స్టాలో షేర్ చేసింది.'ప్రజలందరికీ అవగాహన కోసమే చెబుతున్న. దయచేసి ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దు. నా కుటుంబాన్ని, స్నేహితులను, నన్ను నేను రక్షించుకోవడానికి ఈ పోస్ట్ చేస్తున్నా. పోలీసు ఫిర్యాదులు, హెచ్చరికలతో ఇదంతా ఆగిపోతుందని ఆశించి ఇప్పటి వరకు మౌనంగా ఉన్నా. కానీ సబరీష్, అతని సోదరుడు నాపై, నా కుటుంబంపై మూడేండ్లుగా వేధింపులు కొనసాగిస్తున్నారు. అసభ్యకరమైన మెసేజ్‌లు పంపిస్తున్నారు. నన్ను మాత్రమే కాకుండా నాకు దగ్గరగా ఉన్నవారిని కూడా టార్గెట్ చేసుకుంటున్నరు. నా వల్ల ఈ పరిస్థితిని వచ్చినందుకు నా ఫ్రెండ్స్, ఫ్యామిలీకి నేను మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్న. మేము చట్టపరమైన మార్గాలను ప్రయత్నించాము, కానీ వేధింపులు ఆగలేదు. అతను వివిధ ఫేక్‌అకౌంట్ల నుంచి నన్ను మాత్రమే కాకుండా.. ఇతర మహిళా నటీమణులను, ఆర్టిస్టులను కూడా వేధిస్తున్నడు. మేము ఇప్పటికే కలిశాం.. మాకు నిశ్చితార్థం జరిగింది అంటూ వంటి కల్పిత కథలను సృష్టిస్తున్నడు. అతని వేధింపులు తట్టుకోలేకపోతున్న. ఇలాంటి నీచులపై అధికారులు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్న 'అంటూ రవీనా తన పోస్ట్‌లో రాసుకొచ్చింది. అంతేకాకుండా సీఎం స్టాలిన్‌తో పాటు చెన్నై పోలీసులకు ట్యాగ్ చేసింది. ఇది ప్రస్తుతం కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

## ఒకవైపు పెళ్లి వార్తలు.. మరోవైపు బన్నీ సినిమా షూటింగ్‌లో రష్మిక!



నటి రష్మిక మందన్న తన వ్యక్తిగత, వృత్తిగత జీవితానికి సంబంధించిన వార్తలతో మరోసారి మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. ఒకవైపు నటుడు విజయ్ దేవరకొండతో ఆమె వివాహం జరగనుందనే ప్రచారం జోరుగా సాగుతుండగా, మరోవైపు ఆమె ఓ భారీ ప్రాజెక్ట్ షూటింగ్‌లో అడుగుపెట్టారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ యాక్షన్ చిత్రంలో రష్మిక జాయిన్ అయ్యారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముంబైలో జరుగుతోంది. ఈ వారంలోనే రష్మిక సెట్స్‌లోకి అడుగుపెట్టి తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణలో పాల్గొంటున్నారు. ఫిబ్రవరి మధ్య వరకు ఈ షెడ్యూల్‌లో ఆమె పాల్గొంటారని సమాచారం. ఈ చిత్రంలో రష్మిక తన కెరీర్‌లోనే తొలిసారిగా నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారని కొన్ని జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో అల్లు అర్జున్‌కు జోడీగా దీపికా పదుకొణె నటిస్తున్నారు. ఇక వృత్తిపరంగా బిజీగా ఉంటూనే, రష్మిక పెళ్లి వార్తలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 2న వీరి వివాహం అంటూ వచ్చిన వార్తలను రష్మిక ప్రతినిధులు ఖండించినా, ఇప్పుడు కొత్తగా ఫిబ్రవరి 26న ఉదయ్‌పూర్‌లో వీరి వివాహం జరగనుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఇటీవల ఎయిర్‌పోర్ట్‌లో దీనిపై మీడియా ప్రశ్నించగా, "దేనికి రా?" అంటూ చిరునవ్వుతో బదులిచ్చి రష్మిక దాటవేయడం ఈ వార్తలకు మరింత బలాన్నిచ్చింది. ఫిబ్రవరి మధ్యలో షూటింగ్ నుంచి ఆమె విరామం తీసుకోనుండటం కూడా ఈ పెళ్లి కోసమేనని ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విషయంపై రష్మిక గానీ, విజయ్ దేవరకొండ గానీ అధికారికంగా స్పందించలేదు.ఈ విషయంపై నేరుగా స్పందించలేదు. పెళ్లి తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో త్వరలోనే ఏదో ఒక అధికారిక క్లారిటీ వచ్చే అవకాశం ఉందని ఫ్యాన్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నిర్మాతగా నిహారిక మరో ప్రయత్నం... ఏప్రిల్ 3న వస్తున్న 'రాకాస'



యువ నటుడు సంగీత్ శోభన్ సోలో హీరోగా పరిచయమవుతున్న కొత్త చిత్రం 'రాకాస'. నటి, నిర్మాత నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై జీ స్టూడియోస్‌తో కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన కీలక అప్‌డేట్‌ను చిత్రబృందం ప్రకటించింది. 'రాకాస' సినిమాను ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను కూడా విడుదల చేసింది. ఇందులో సంగీత్ శోభన్ చీకటిలో చేతిలో కాగడా పట్టుకుని సీరియస్‌గా ఏదో వెతుకుతున్నట్లు కనిపించడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. 'కమిటీ కుర్రోళ్లు' వంటి విభిన్న కథాంశంతో తొలి ప్రయత్నంలోనే నిర్మాతగా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నిహారిక, ఇప్పుడు 'రాకాస' చిత్రంతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. మానస శర్మ ఈ చిత్రంతో దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ మోషన్ పోస్టర్, గ్లింప్స్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. తనదైన కామెడీ టైమింగ్‌తో గుర్తింపు తెచ్చుకున్న సంగీత్ శోభన్, ఈ సినిమాలో సోలో హీరోగా ఎలా మెప్పిస్తాడనే దానిపై అంచనాలు నెలకొన్నాయి. ఇది ఒక పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రంగా ఉంటుందని తెలుస్తోంది.

## 'మన శంకర వరప్రసాద్ గారు' ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?

మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఇప్పుడు ఓటీటీలో సందడి చేసేందుకు సిద్ధమైంది. సంక్రాంతికి థియేటర్లలో విడుదలై భారీ విజయం సాధించిన ఈ సినిమా.. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5లో ఈ నెల 11 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. ప్రముఖ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్, జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. విడుదలైన తొలి షో నుంచే పాజిటివ్ టాక్ సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించింది. అనూహ్యంగా కేవలం ఆరు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకుని, నిర్మాతలకు



లాభాల బాట పట్టించింది. ఈ సినిమా ఓటీటీ విడుదలలో ఒక ప్రత్యేకత ఉంది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, మలయాళం, హిందీ, మరాఠీ, బెంగాలీ భాషల్లోనూ ఒకేసారి అందుబాటులోకి రానుంది. దీంతో దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఈ చిత్రాన్ని తమ భాషల్లో వీక్షించే అవకాశం లభించనుంది. థియేటర్లలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'మన శంకర వరప్రసాద్ గారు', ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై కూడా అదే స్థాయిలో ఆదరణ పొందుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. థియేటర్లలో చూడలేకపోయిన ప్రేక్షకులు, మరోసారి చూడాలనుకునే అభిమానులు ఈ ఓటీటీ విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పెబ్బేరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం


* పెబ్బేరు సంత స్థలాన్ని కబ్జా చేసి, అవినీతి అక్రమాలకు పాల్పడే అహంకారుల మాటలు నమ్మకండి
* రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కేవలం పెబ్బేరు మున్సిపాలిటీకే 54 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టాం
* మరో 10 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది
* ప్రతిపక్షాల మాటలు నమ్మితే పట్టణాల అభివృద్ధి కుంటుపడుతుంది
* కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను అఖండ మెజారిటీతో గెలిపించాలని
* వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపు

వనపర్తి జిల్లా, ఫిబ్రవరి 6 (భారత శక్తి) : జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులకు సంబంధించి 12 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని దాంతో పెబ్బేరు మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని వార్డు ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా కుసుమ ని, రెండవ వార్డ్ అభ్యర్థి, సుమిత్ర ని, మూడో వార్డు అభ్యర్థి వెంకటరమణని, నాల్గవ వార్డు అభ్యర్థి జములమ్మ ని, ఐదవ వార్డు అభ్యర్థి భాగ్యలక్ష్మి శివ ని, ఆరవ వార్డు అభ్యర్థి తాటికొండ కృష్ణ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శివసేన రెడ్డి తో కలిసి అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.

పెబ్బేరు పట్టణంలోని 30 ఎకరాల సంత స్థలాన్ని కబ్జా చేసి విలువైన భూమిని సొంతం చేసుకోవాలని చూసిన ఓ మాజీ మంత్రి నేడు పెబ్బేరు పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ



అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం చేయడం సిగ్గుచేటుని ఆయన అన్నారు. పెబ్బేరు పట్టణంలో పదేళ్ల టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిందేమీ లేదని ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చాక కేవలం రెండు సంవత్సరాల లోనే పెబ్బేరు మునిసిపాలిటీలో కేవలం పెబ్బేరు మున్సిపాలిటీలోనే 54 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. పెబ్బేరు పట్టణంలోని మున్సిపాలిటీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఉచిత విద్యుత్తు సన్న బియ్యం పంపిణీ మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలు నేడు ఇంటింటికి అందుతున్నాయని అన్నారు. అవినీతిపరుల మోసపూరిత మాటలు నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే పెబ్బేరు మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందని వారు సూచించారు.కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు పట్టణ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, గంధం రాజశేఖర్, సురేందర్ గౌడ్, రామచంద్ర రెడ్డి, సాయిచరణ్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, యుగేందర్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకటరామిరెడ్డి, శ్రీహరి రాజు, రాజశేఖర్ రెడ్డి, పట్టణ మాజీ కౌన్సిలర్, మహిళలు,యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న 30వ వార్డ్ బిజెపి అభ్యర్థి నక్క మహేష్

వనపర్తి జిల్లా , ఫిబ్రవరి 6 (భారత శక్తి) : వనపర్తి 30 వార్డు బిజెపి బలపరిచిన అభ్యర్థిగా నక్క మహేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు 30 వార్డు ప్రజలు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించగలరని అభ్యర్థించారు. నేను లోకల్ అభ్యర్థిని 30వార్డు అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని సీసీ రోడ్లు గాని డ్రైనేజీలు గాని ఇండ్ల మధ్యలో ఉండే పిచ్చిమొక్కలను పొదలను శుభ్రపరిచి చేసి చూపిస్తానని అన్నారు. నేను గెలిచిన మూడు నెలల లోపలనే సివి రామన్ బ్యాక్ సైడ్ ఉండే సిసి రోడ్లు డ్రైనేజీలు వార్డు లొ ఉండే సమస్యలన్నీ తీరుస్తానని మీ అందరి ఆదరాభిమానాలతో నాకు ఒక అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో నన్ను గెలిపించాలని కోరారు.




# ఆక్రమణలపై హైడ్రా 'ఉక్కుపాదం'

* నగరంలో మూడు చోట్ల భారీ కూల్చివేతలు
* బోరబండలో 3.20 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
* సుమారుకుంట ఎఫ్‌టీఎల్‌లో 11 ఎకరాల ఆక్రమణలు తొలగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 6 (భారత శక్తి) :నగరంలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను ఆక్రమించి చేపట్టిన అక్రమ కట్టడాలపై 'హైడ్రా' (HYDRAA) మరోసారి విరుచుకుపడింది. శుక్రవారం నగరంలోని మూడు వేర్వేరు ప్రాంతాల్లో భారీ స్థాయిలో కూల్చివేతలు చేపట్టి, కోట్లాది రూపాయల విలువైన భూములను ఆక్రమణదారుల చెర నుంచి విడిపించింది. సుమారుకుంట చెరువు పరిధిలో 11 ఎకరాలు, బోరబండలో 3.20 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడంతో పాటు నాగారంలో ఆలయ భూమిని పరిరక్షించింది.

*** చెరువు శిఖంలో షెడ్లు కడితే ఫైన్..**

మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా దుండిగల్ పరిధిలోని దూలపల్లి 'సుమారుకుంట' చెరువు ఎఫ్‌టీఎల్ (FTL) పరిధిలో జరిగిన ఆక్రమణలను అధికారులు నేలమట్టం చేశారు. 42 ఎకరాల విస్తీర్ణమున్న ఈ చెరువులో కొందరు అక్రమార్కులు మట్టిని నింపి ప్రహరీలు నిర్మించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ వెలసిన స్క్రాప్ దుకాణాలు, హోటళ్లు, కంటైనర్ల తయారీ షాపులను హైడ్రా కూల్చివేసింది. మొత్తం 11 ఎకరాల ఆక్రమణలను తొలగించి చెరువుకు పూర్వవైభవం తెచ్చే ప్రయత్నం చేశారు. "శిఖం పట్టా భూముల్లో కేవలం సాగు మాత్రమే చేసుకోవాలి. నిబంధనలు ఉల్లంఘించి షెడ్లు వేస్తే ఉపేక్షించేది లేదు" అని అధికారులు హెచ్చరించారు.

*** ఫోర్జరీ పత్రాలతో ఆక్రమణ.. బుక్కైన నిందితుడు:**

బోరబండ (ఖైరతాబాద్ మండలం) పరిధిలోని సర్వే నంబరు 128/1లో ఉన్న మూడున్నర ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. గతంలో యూఎల్సీ (ULC) కింద ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఈ భూమిని, నకిలీ పత్రాలతో ఆక్రమించేందుకు ప్రయత్నించిన షరీఫ్ ఖాన్ అనే వ్యక్తిపై బోరబండ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇక్కడ వెలసిన ఇసుక, ఇటుక వ్యాపార షెడ్లను తొలగించిన అధికారులు, భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

*** శివాలయ భూమికి విముక్తి:**

నాగారం రామకృష్ణానగర్ (కీసర మండలం) లోని శివాలయానికి చెందిన 1,365 గజాల భూమిని ఆక్రమణదారుల నుంచి హైడ్రా విడిపించింది. 2017లో నిర్మించిన ఈ ఆలయానికి చెందిన ఖాళీ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదుతో అధికారులు రంగంలోకి దిగారు. విచారణ అనంతరం ఆ స్థలం ఆలయానిదేనని తేల్చి, అక్కడ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం

* రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి

హైదరాబాద్రం, ఫిబ్రవరి 6 (భారత శక్తి) : గారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలతో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడారు మున్సిపాలిటీ ఎన్నికలపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 75 నుంచి 80% సీట్లు కాంగ్రెస్ అందుకుంటుందని అన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు మహిళా సాధికారికత పేరిట రుణాలు విద్యా వైద్య రంగాల్లో పెను మార్పులు ఉచిత బస్సు గృహలక్ష్మి పథకాలు పాలమూరు లాంటి వెనుకబడిన జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాలలు ట్రిబుల్ ఐటీ కళాశాల ఏకీకృత పాఠశాలల నిర్మాణాలు, రేషన్ కార్డులు ఉద్యోగాల నియామకాలు ఇలా అన్ని రంగాలలోనూ తమ ప్రభుత్వం సత్తా చాటిందన్నారు అందుకే ఎక్కడ చూసినా కాంగ్రెస్ కు అనుకూల వాతావరణం కనిపిస్తుందని అదే కాంగ్రెస్ కు విజయాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు మున్సిపాలిటీలలో ఏ వార్డుకు వెళ్లిన ప్రజల నుంచి మంచి స్పందన ఉందని వారి సమస్యలు కష్టాలు విని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు సామాన్య



ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమం కోసం ప్రణాళికలు చేపట్టడం జరుగుతుందని మంత్రి వివరించారు విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాం భవిష్యత్తులో అందరికీ అందుబాటులో వైద్యం ఉండేలా వైద్య రంగాన్ని తీర్చిదిద్దుతున్నాం భవిష్యత్తులో ఏ బాధితుడు కూడా వైద్యం అందుబాటులో లేక మరణించడం జరగదు అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు షాద్ నగర్ పట్టణంలో 14 వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అందెమోహన్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఆయన అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లా లక్ష్యంగా వైద్య రంగాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నామని వెల్లడించారు బాధితులు వైద్యం కోసం వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు రాకుండా జిల్లా కేంద్రాల్లోనే వైద్యం అందుబాటులో ఉండేలా ఆస్పత్రులను ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల సేవ లు అందుబాటులో ఉంటాయన్నారు వైద్యానికి సంబంధించి సౌత్ సెంట్రల్ గా పాలమూరు జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎవరికి వైద్యం అవసరమైన మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేలా వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామన్నారు అదేవిధంగా కల్ల పరీక్షలకు సంబంధించి ప్రత్యేక కేంద్రం, 80 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు ఉమా కేర్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు అదేవిధంగా మండలాల వారిగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఎనిమిదో నిమిషంలో అంబులెన్సులు అందుబాటులోకి వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు జాతీయ రహదారులపై ప్రమాద బాధితులకు అత్యవసర చికిత్సలు ఏర్పాటు చేసేలా శివారు ప్రాంతాలలో 200 పడకలతో ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు ఉస్మానియా, గాంధీ హాస్పిటల్ తరహాలోనే 32 డిపార్ట్మెంట్ లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు 90% చికిత్సలు ఈ ఆసుపత్రిలోనే జరుగుతాయని ఆయన వెల్లడించారు అదేవిధంగా గ్రామీణ వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి డయాబెటిక్ సెంటర్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

# పాఠశాలల్లో భద్రత 'గాలికి'.. చిన్నారుల ప్రాణాలతో చెలగాటం!

* లింగోజీగూడ కృష్ణవేణి స్కూల్‌లో ఘోరం: నాలుగేళ్ల చిన్నారికి చేయి విరిగి విలవిలలాడుతున్న పరిస్థితి..
* యాజమాన్యం నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల ఆగ్రహం.. పోలీసులకు ఫిర్యాదు

సరూర్ నగర్, ఫిబ్రవరి 6 (భారత శక్తి) : అక్షరాలు దిద్దాల్సిన వయసులో ఆ చిన్నారి ఆపరేషన్ థియేటర్‌కు వెళ్లాల్సి వచ్చింది. పాఠశాల యాజమాన్యం వహించిన అజాగ్రత్త ఒక మధ్యతరగతి కుటుంబంలో తీరని వేదన మిగిల్చింది. లింగోజీగూడలోని కృష్ణవేణి పాఠశాలలో నాలుగేళ్ల తన్వి చేయి విరిగిన ఘటన ఇప్పుడు కలకలం రేపుతోంది. కేవలం ఫీజుల వసూలుపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల భద్రతపై లేకపోవడం ప్రైవేట్ విద్యాసంస్థల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది.

*** ఘటన వివరాల్లోకి వెళ్తే..**

అధికారి నగర్‌కు చెందిన రూపా నెర్పవాత్ తన కుమార్తె తన్వి (4)ని బుధవారం ఉదయం పాఠశాలకు పంపారు. మధ్యాహ్నం 12:30 గంటలకు పాపను ఇంటికి తీసుకెళ్లడానికి వెళ్లగా, చిన్నారి విపరీతమైన నొప్పితో విలవిల్లాడుతూ కనిపించింది. ఏం జరిగిందని తల్లి ప్రశ్నించగా.. "పాప ఇప్పుడే కింద పడింది" అని ప్రిన్సిపాల్ పొడిపొడిగా సమాధానం ఇచ్చారు. కానీ, పాప పరిస్థితిని గమనించిన తల్లిదండ్రులు వెంటనే చైతన్యపురిలోని ప్రాణహిత ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పాప చేయి ఎముక విరిగిందని (Multiple Fractures) నిర్ధారించి, అత్యవసరంగా శస్త్రచికిత్స నిర్వహించారు. చేయి విరగడం అంటే అది చిన్న ప్రమాదం కాదని, పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం వల్లే జరిగిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**సీ.సీ ఫుటేజ్‌పై నీళ్లు నమలడం:**

అసలు ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకోవడానికి తల్లిదండ్రులు సీసీ ఫుటేజ్ చూపించాలని కోరగా, పాఠశాల యాజమాన్యం నుంచి నిర్లక్ష్యపు సమాధానాలు



ఎదురయ్యాయి. కెమెరాలు పనిచేయడం లేదని లేదా సాకులు చెబుతూ కాలయాపన చేయడం వెనుక ఏదో కుట్ర ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

*** ప్రైవేట్ పాఠశాలలు - భద్రతా నిబంధనలు:**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు కచ్చితంగా పాటించాల్సిన రక్షణ చర్యలు ఇవే:

నిరంతర నిఘా: పసిపిల్లలు ఉండే ప్రాంగణాల్లో ప్రతి సెకను ఆయా లేదా వార్డెన్ పర్యవేక్షణ ఉండాలి.

*** సురక్షిత మౌలిక సదుపాయాలు:**

తరగతి గదులు, ఆటస్థలాల వద్ద పదునైన అంచులు, జారుడు నేలలు ఉండకూడదు.

ప్రథమ చికిత్స విఫలం: తన్వి విషయంలో గాయం తీవ్రతను గుర్తించడంలో యాజమాన్యం




విఫలమైంది. వెంటనే ఆసుపత్రికి తరలించాల్సిన బాధ్యత వారిపైనే ఉంది.

విద్యాశాఖ పర్యవేక్షణ: ప్రైవేటు పాఠశాలలను పర్యవేక్షించే ఎంఈఓ (MEO), డిఈఓ (DEO) లు కేవలం అడ్మిషన్ల సమయంలోనే కాకుండా, మధ్యమధ్యలో భద్రతా తనిఖీలు నిర్వహించాలి. నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి.

*** పరిహారం మరియు చర్యలు:**

బాధిత తల్లిదండ్రులు ఇప్పటికే సరూర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. చిన్నారికి జరిగిన అన్యాయానికి పాఠశాల యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని, వైద్య ఖర్చులతో పాటు భారీ జరిమానా విధించాలని సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణమే స్పందించి విచారణ జరపాల్సి ఉంది.

# 9వ వార్డ్ లో కాంగ్రెస్ పార్టీదే విజయం కాయం అంటూ ధీమా

* **వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్**






వనపర్తి జిల్లా, ఫిబ్రవరి 6 (భారత శక్తి) : వనపర్తి మున్సిపాలిటీ ఎన్నికలలో 9వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి ఎమ్మెల్యే తుడిమెగా రెడ్డి లా ఆశీర్వాదంతో బలపరిచిన అభ్యర్థి విభూది మహేశ్వరి విజయం ఖాయమంటూ ధీమా వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్ సాగర్ శుక్రవారం రోజు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఓటర్లతో మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గెలిపించి 9వ వార్డు మర్రి కుంట లక్ష్మీ నరసింహ కాలనీ భగీరథ కాలనీ హౌసింగ్ బోర్డ్ కాలనీ వార్డ్ లో ఉన్న పలు కాలనీలు వాడాలను అభివృద్ధి చేయాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని ప్రజలు దీనిని గుర్తించి ఈ అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విభూది మహేశ్వరికి కల్పించి తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో 9వ వార్డు మర్రి కుంట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చీర్ల ఆంజనేయులు భాష నాయక్ రాంజీ నాయక్ చీర్ల పాండు చీర్ల మహేష్ చీర్ల సత్యం గుంటి సుధాకర్ పీర్ నాయక్ గుంటి రాజు రాములు అయ్యన్న తదితర ముఖ్య నాయకులు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మల్లన్న ఆలయానికి
# అన్నప్రసాద విస్తరాకుల విరాళం..!

హైదరాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 6(భారత శక్తి): ఫిబ్రవరి 8 నుండి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. శుక్రవారం శ్రీ భ్రమరాంబికా సేవా సమితి, చీరాల వారు అన్నప్రసాద వితరణ విభాగానికి లక్ష విస్తరాకులను విరాళంగా అందజేశారు. వీరు అన్నపూర్ణాభవనం నందు సహాయ కార్యనిర్వహణాధికారి, పర్యవేక్షకుల వీటిని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఈ విస్తరాకులను సమర్పించడం జరిగిందన్నారు. వీటి విలువ రూ. 3,00,000/లకు పైగా ఉంటుందని దాతలు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలలో వీరు విస్తరాకులను అందజేయడం జరుగుతోంది.ఈ కార్యక్రమములో భ్రమరాం బికా సేవా సమితి అధ్యక్షురాలు యం.వి. మహాలక్ష్మీ, పలువురు సేవా సమితి ప్రతినిధులు శివ సేవకులు పాల్గొన్నారు.



## 26వ వార్డ్ లో దూసుకుపోతున్న
# బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీను సాగర్

వనపర్తి జిల్లా, ఫిబ్రవరి 6 (భారత శక్తి ప్రతినిధి) : వనపర్తి మున్సిపాలిటీ ఎన్నికలలో 26వ వార్డ్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బలపరిచిన బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీను సాగర్ ఇంటింటి ప్రచారంలో భారీగా జన స్పందన వస్తుందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26వ వార్డ్ లో ఉన్న సమస్యలు పరిష్కారం కావాలి అభివృద్ధి జరగాలంటే అది ఒక బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తాను ఎల్లప్పుడూ ప్రజా సేవలోనే ఉన్నానని ఏ రోజు ఏ పదవులు అడగలేదని ఈసారి నాకు వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఇచ్చిన అవకాశానికి 26వ వార్డు ఓటర్ మహాసేయులు ఆలోచించి ఈ ఒక్క అవకాశాన్ని నాకు కల్పించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగేశ్వర్ రెడ్డి సురేందర్ మేస్త్రి తదితర ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై
# భారతీయ జనతా పార్టీ మేనిఫెస్టో విడుదల

* **ప్రత్యేక దృష్టి సారించింది. పురపోరులో మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచేలా ప్రచారం ముమ్మరం చేసింది.**



హైదరాబాద్, ఫిబ్రవరి 6 (భారత శక్తి ప్రతినిధి) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో "వికసిత్ తెలంగాణ బిజెపి సంకల్ప పత్రం 2026" పేరుతో రూపొందించిన మేనిఫెస్టోను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్. ఆవిష్కరించారు. మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు కీలక హామీలతో మేనిఫెస్టోను విడుదల చేశారు. బీజేపి మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల సహ ఇంచార్జులు అశోక్ పర్ణామి , రేఖా శర్మ , బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి. సుభాష్ , పార్టీ సీనియర్ నాయకులు జి. వెంకట్ రెడ్డి , కప్పర ప్రసాద్ , సి.హెచ్. విఠల్ , తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వికసిత్ తెలంగాణ మేనిఫెస్టోలో, తెలంగాణ మున్సిపాలిటీల్లో బీజేపి గెలిచిన వెంటనే అమలు చేయాల్సిన కీలక హామీలు స్పష్టంగా పొందుపరిచారు. అవినీతి రహిత పాలన, ఫైనాన్స్ కమిషన్ ద్వారా వచ్చే నిధులను పూర్తిస్థాయిలో ప్రజల అభివృద్ధికే వినియోగించడం, ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరేలా సమర్ధవంతమైన పాలనా వ్యవస్థను అమలు చేయడం ఈ మేనిఫెస్టో ప్రధాన లక్ష్యమని రాంచందర్ రావు తెలిపారు. మున్సిపాలిటీలలో ఎలాంటి అవినీతికి తావుండదని, ప్రభుత్వ లేదా మున్సిపల్ భూముల ఆక్రమణలు, నిధుల మళ్లింపుకు (డైవర్షన్) ఎటువంటి అవకాశం ఉండదని స్పష్టంగా చెప్పారు. పార్టీకి చెందినవారు గానీ, అధికారులు గానీ నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మేనిఫెస్టోలో యువత కేంద్రంగా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, జాబ్ ట్రైనింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. అలాగే ప్రతి మున్సిపాలిటీని మోడల్ నగరంగా అభివృద్ధి చేయడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తామని రాంచందర్ రావు వెల్లడించారు. సీనియర్ సిటిజన్స్, యువతకు అనుకూలంగా ప్రతి మున్సిపాలిటీలో వాకింగ్ ట్రాక్స్, ఆధునిక సదుపాయాలతో కూడిన పార్కులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కొన్ని పార్కులను యూటిలిటీ పార్కులుగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలలో ఎల్ ఈ డి వీధి దీపాలు, చెత్త, వ్యర్థాల సేకరణ, వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. ఇవి సమగ్ర, పారదర్శక నగరాల రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో నీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్లు, పార్కులు, కమ్యూనిటీ హాళ్లు వంటి అన్ని సౌకర్యాలను అత్యున్నత ప్రమాణాలతో అందించడమే ప్రధానంగా తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ భూములు, మున్సిపల్ భూములపై ఎక్కడైనా ఎన్‌క్రోచ్మెంట్స్ కు అవకాశముంటే అడ్డుకుంటామని, కబ్జాలకు పాల్పడితే వాళ్లెవరైనా సరే సీరియస్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. ఫైనాన్స్ కమిషన్ ద్వారా అర్బన్ లోకల్ బాడీస్‌కు వచ్చే నిధులను పూర్తిగా, పారదర్శకంగా వినియోగిస్తామని, ఎలాంటి డైవర్షన్ ఉండదని చెప్పారు. బీజేపీ పాలనలో కరప్షన్ ఫ్రీ మున్సిపల్ గవర్నెన్స్ ఉంటుందని రాంచందర్ రావు గారు స్పష్టంగా పేర్కొన్నారు. ఈ మేనిఫెస్టో ద్వారా తెలంగాణ ప్రజలకు బీజేపీ స్పష్టమైన సంకేతం ఇస్తోందని, ప్రజలు బీజేపీకి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని రాంచందర్ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీజేపీపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి, పార్టీ ఎదుగుదలను చూసి భయపడుతున్నాయని రాంచందర్ రావు. విమర్శించారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ నిధులను ప్రజలకు ఇవ్వకుండా, ప్రాజెక్టులుకాంట్రాక్టుల ద్వారా కిక్‌బ్యాక్‌లకు ఉపయోగించుకున్నాయని విమర్శించారు. ఇటీవలి రోజుల్లో తెలంగాణలో పోలీసు వ్యవస్థను ఉపయోగించి బీజేపీ కార్యకర్తలపై అక్రమ కేసులు, దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రామగుండంలో అభ్యర్థిని బెదిరించి విత్‌డ్రా చేయించిన ఘటన, మంచిర్యాలలో కార్యకర్తల ఇళ్లపై దాడులు జరిగిన విషయాలను ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను తమ కార్యకర్తల మాదిరిగా ఉపయోగించుకుంటోందని రాంచందర్ రావు మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టడం, దాడులకు పాల్పడిన ఘటనలపై హ్యూమన్ రైట్స్ కమిషన్‌లో ఫిర్యాదు చేస్తామని, కేంద్ర ప్రభుత్వం కూడా చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కర్ణాటకలో తీసుకొచ్చిన హేట్ స్పీచ్ బిల్లును అనుకరిస్తూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టం బీజేపీ నేతలు, కార్యకర్తలను ఇరికించేందుకు, అక్రమంగా కేసులు బనాయించేందుకు మాత్రమే ఉద్దేశించినదని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఎదుర్కొన్న సమస్యలపై ప్రస్తావిస్తూ, అవినీతి, నిధుల దుర్వినియోగంతో రాష్ట్ర అభివృద్ధి కుటుపడిందని ఆయన పేర్కొన్నారు. మేనిఫెస్టోలో సంపూర్ణ హామీలు, మౌలిక సదుపాయాలు, ఉపాధి, విద్య, వైద్య సేవలు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, డిజిటల్ సేవలు వంటి అన్ని అంశాలు ఉన్నాయి. భారతీయ జనతా పార్టీ గెలిస్తే అవినీతి రహిత, సమగ్ర అభివృద్ధి దిశగా మున్సిపాలిటీల మార్గం సిద్ధం అవుతుందని వివరించారు. ఈ మేనిఫెస్టో కేవలం ఒక పత్రం కాదు. తెలంగాణ నగరాలు, పట్టణాలు ప్రపంచ స్థాయి ప్రమాణాలు నెలకొల్పే కార్యాచరణ ప్రణాళిక. పౌర సదుపాయాలు, మౌలిక వసతులు, ఉపాధి, విద్య, వైద్య సౌకర్యాలు అత్యున్నతంగా ఉంటే ప్రజల జీవనం సులభతరంగా ఉంటుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీస్, అమృత్, హృదయ్, డిజిటల్ ఇండియా వంటి పథకాలకు శ్రీకారం చుట్టింది. ఈ పథకాలు సక్రమంగా అమలు కావాలన్నా, మరిన్ని నిధులు నగరాలకు, పట్టణాలకు రావాలన్నా స్థానికంగా బీజేపీ పాలన అవసరం. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే అవినీతిని అంతం చేసి, సమగ్ర అభివృద్ధి దిశగా పట్టణాలను ముందుకు తీసుకెళ్తామని, అందుకోసం.. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని, నగరాలు, పట్టణాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు మద్దతు తెలిపాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు.



# బౌరాపూర్ జాతర ను ఘనంగా నిర్వహించాలి

* **నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్ జిల్లాప్రతినిధి ఫిబ్రవరి 6(భారత శక్తి ) : నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల దట్టమైన అటవీ లోతట్టు ప్రాంతంలో ప్రకృతి ఒడిలో మధ్య వెలిసిన లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ గ్రామపంచాయతీ బౌరాపుర్ వద్ద గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చెంచుల ఆరాధ్య దైవమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి జరిగే కళ్యాణ మహోత్సవం, చెంచు జాతర ఏర్పాటు పై వివిధ శాఖల అధికారులు, చెంచు పెద్దలు, జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్ర, తో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,........ చెంచు గిరిజనుల సాంప్రదాయ బద్ధంగా ప్రతి సంవత్సరం నిర్వహించే బౌరపూర్ జాతరను ఈ ఏడాది ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మూడు రోజులపాటు ఆధ్యాత్మికంగా, దైవికంగా, అన్ని నిబంధనలు పాటిస్తూ ఎక్కడా ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీన జరగనున్న జాతర రథోత్సవం సందర్భంగా ఆదివాసీ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆదివాసీ పూజారులతో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా జాతర ప్రాంగణం అంతటా తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మిషన్ భగీరథ అధికారులు తాగునీటి సరఫరా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య సిబ్బందితో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతరకు వచ్చే చెంచు ప్రజలకు సరిపడే విధంగా భోజన వసతులు కల్పించాలని కలెక్టర్ డిటిడిఓను ఆదేశించారు. అలాగే పారిశుధ్యం, వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జాతర ప్రాంగణంలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. భక్తులకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, భద్రత దృష్ట్యా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతర పర్యవేక్షణ కోసం అన్ని శాఖల అధికారులతో నోడల్ ఆఫీసర్లను నియమించామని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులు సంతృప్తి చెందేలా ఏర్పాట్లు చేయాలని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే చెంచు భక్తులకు సౌకర్యవంతమైన



దర్శనం కల్పించడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెంచు నాయకులు పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, పిఓ ఐటీడీఏ మేనేజర్ జాఫర్, వివిధ శాఖల జిల్లా అధికారులు అప్పా పూర్ పెంట గ్రామ సర్పంచ్ శివమ్మ, చెంచు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీం 11... కల్తీకి, హత్యలకు బ్రాండ్ అంబాసిడర్లు: మంత్రి నారా లోకేశ్

అమరావతి, ఫిబ్రవరి 6(భారత శక్తి) : 'టీం 11' బృందం కల్తీ మద్యం, కల్తీ నెయ్యి, బాబాయి హత్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. దేవుడిని అడ్డం పెట్టుకుని రూ.250 కోట్లు దోచుకుని, ఇప్పుడు కల్తీ నెయ్యి కేసులో క్లీన్‌చిట్ వచ్చిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు అనే విషయాన్ని జీవితాంతం గుర్తుంచుకోవాలి. నాయకులు ఎంత ఎదిగినా, ఎన్ని ఇబ్బందులు వచ్చినా చివరకు మన దేవాలయం లాంటి టీడీపీ ఆఫీసుకే వస్తారు. పార్టీని బలోపేతం చేసేందుకు మనం అహర్నిశలు కష్టపడాలి" అని చంద్రబాబు చెప్పిన మాటలను గుర్తుచేశారు.

**బూత్ స్థాయి నుంచే పార్టీ పునర్నిర్మాణం**

"గ్రామస్థాయి నుంచి కాదు, బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టాం. బూత్ స్థాయిలో బలంగా ఉంటేనే టీడీపీ బలంగా ఉంటుంది" అని లోకేశ్ స్పష్టం చేశారు. 2019 ఎన్నికల తర్వాత కొన్ని బూత్‌లలో వేవ్ ఉన్నా ఎందుకు గెలవలేకపోయామనే కారణాలను అన్వేషించాలన్నారు. తన అనుభవాన్ని వివరిస్తూ, "1985 తర్వాత మంగళగిరిలో టీడీపీ జెండా ఎగరలేదు. 2019లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయినప్పుడు కలిగిన బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఓడిన చోటే గెలవాలని కార్యకర్తలతో కలిసి బూత్‌ల వారీగా సమీక్షించి, నాలుగేళ్లు తూచా తప్పకుండా పనిచేసి విజయం సాధించాం" అని తెలిపారు. సంస్థాగత నిర్మాణంపై నమ్మకంతోనే గెలిచానని, ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

**నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం**

ఐదు జోన్లలో 4,772 బూత్‌లను బలోపేతం చేసేందుకు 903 మంది సీనియర్ నాయకులను నియమించినట్లు లోకేశ్ వెల్లడించారు. "ప్రతి నాయకుడు బూత్‌కు కనీసం ఒక రోజు కేటాయించి, అక్కడి పరిస్థితులను తెలుసుకుని, పార్టీ బలోపేతానికి నివేదిక ఇవ్వాలి. ఇకపై బూత్ పనితీరు ఆధారంగానే రాజకీయ భవిష్యత్తు ఉంటుంది. కష్టపడి పనిచేసిన వారికే పార్టీలో పదవులు దక్కుతాయి," అని ఆయన స్పష్టం చేశారు. పసుపు జెండా కోసం ప్రాణాలు త్యాగం చేసిన అంజిరెడ్డి తాత, మంజుల, చెన్నుపాటి గాంధీ, తోట చంద్రయ్య వంటి కార్యకర్తలే తనకు స్ఫూర్తి అని అన్నారు.

**కూటమి ప్రభుత్వ ఘనతలను వివరించాలి**

"దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. విశాఖ ఉక్కును లాభాల్లోకి తీసుకువచ్చిన ఘనత డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్‌ది. విశాఖ రైల్వే జోన్ సాధించుకున్నాం. అమరావతి, పోలవరం పనులు వేగవంతం చేశాం. కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం," అని లోకేశ్ తెలిపారు. రూ.4 వేల పింఛను, తల్లికి వందనం, అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, 16వేల టీచర్ పోస్టుల భర్తీ వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు.

**కూటమిలో విడాకులు ఉండవు**

"రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. కనీసం 15 ఏళ్లు కలిసికట్టుగా ముందుకు వెళితేనే అభివృద్ధి సాధ్యమని పవనన్న చెప్పారు. మన కూటమిలో విడాకులు, మిస్ ఫైర్‌లు, క్రాస్ ఫైర్‌లు ఉండవు. ఏవైనా సమస్యలుంటే మూడు పార్టీలు కూర్చొని చర్చించుకుంటాయి. వైసీపీ మన మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తుంది, అందరూ అప్రమత్తంగా ఉండాలి" అని లోకేశ్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు..
# బీజేపీ మేనిఫెస్టో విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 6(భారత శక్తి) : తెలంగాణలో బీజేపీ మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జ్‌లు అశోక్ పర్నామి, రేఖా శర్మతో కలిసి 'వికసిత్ తెలంగాణ.. బీజేపీ సంకల్ప పత్రం' పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ గెలిస్తే పెండింగ్ పనుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామని తెలిపారు. అవినీతిరహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని తెలిపారు. కబ్జాలపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు బీజేపీని చూసి భయపడుతున్నాయని అన్నారు. కేంద్రం తెలంగాణకు ఏమిచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారని, ఏ జిల్లాకు ఎంతిచ్చామో కూడా చెబుతామని అన్నారు. మరి రేవంత్ రెడ్డి ఏమిచ్చారో చెబుతారా అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తలపై పోలీసులు దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులను తమ కార్యకర్తల్లా ఉపయోగించుకుంటోందని అన్నారు.

# కేసీఆర్, కేటీఆర్‌లను కాపాడుతున్నది ఆయనే: రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 6(భారత శక్తి) : కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో, ఫార్ములా ఈకార్ రేసింగ్‌లో కేసీఆర్, కేటీఆర్‌లను ఎప్పుడు అరెస్టు చేస్తారని తాను బీజేపీని ప్రశ్నిస్తున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వారిద్దరినీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాపాడుతున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డి ఇక్కడ కల్వకుంట్ల కిషన్ రావుగా మారారని ఎద్దేవా చేశారు. నిజామాబాద్ జిల్లా బర్దీపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎంపీగా ధర్మపురి అరవింద్‌ను రెండుసార్లు గెలిపించినా నిజామాబాద్ ప్రాంతానికి బీజేపీ చేసిందేమీ లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ మూడుసార్లు ప్రధాని అయ్యారని కానీ నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదని విమర్శించారు. ఇక్కడి వ్యవసాయం తెలంగాణకే కాదు దేశానికే ఆదర్శమని అన్నారు. నిజామాబాద్‌లో ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి వేగంగా జరుగుతుందని అన్నారు. తనకు కులం, మతం లేదని, అందరివాడినని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిజామాబాద్ జిల్లా గొప్ప నాయకులను అందించిందని, మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో నిజామాబాద్ మురికికూపంగా మారిందని విమర్శించారు. మోదీ దగ్గర ధర్మపురి అరవింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను స్మార్ట్ సిటీగా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.

## నగరంలో కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం..
# బోరబండ, సుమారుకుంటలో భారీ ఆక్రమణల తొలగింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 6(భారత శక్తి) : హైదరాబాద్ నగరంలో ఆక్రమణలపై హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఉక్కుపాదం మోపింది. శుక్రవారం నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, అక్రమ నిర్మాణాలను తొలగించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా చెరువు శిఖం, ప్రభుత్వ, ఆలయ భూములను కబ్జాదారుల చెర నుంచి విడిపించింది.

**సుమారుకుంట చెరువుకు విముక్తి**

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, దుండిగల్ గండిమైసమ్మ మండలం, దూలపల్లి గ్రామంలోని సుమారుకుంట చెరువు వద్ద హైడ్రా అధికారులు భారీ ఆపరేషన్ చేపట్టారు. సుమారు 42 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) పరిధిలో అక్రమంగా నిర్మాణాలు వెలిశాయి. దాదాపు 11 ఎకరాల విస్తీర్ణంలో మట్టిని నింపి, స్క్రాప్ దుకాణాలు, హోటళ్లు, కంటైనర్ల తయారీ షాపులు, వెల్డింగ్ దుకాణాల వంటి తాత్కాలిక షెడ్లు నిర్మించారు. వర్షాకాలంలో వరద ముంపునకు కారణమవుతాయనే ఉద్దేశంతో ఈ నిర్మాణాలను తొలగించినట్లు అధికారులు తెలిపారు. శిఖం పట్టా భూముల్లో నీరు లేనప్పుడు వ్యవసాయం చేసుకోవచ్చు కానీ, శాశ్వత నిర్మాణాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు.

**ప్రభుత్వ భూమి స్వాధీనం**

ఫెన్సింగ్ ఏర్పాటు మరోవైపు, ఖైరతాబాద్ మండలం యూసుఫ్‌గూడ పరిధిలోని బోరబండలో 3.20 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా స్వాధీనం చేసుకుంది. సర్వే నంబర్ 128/1లో ఉన్న ఈ భూమిని గతంలో అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యూఎల్‌సీ) చట్టం కింద ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అయితే, యూఎల్‌సీ క్లియరెన్స్ వచ్చినట్లు షరీఫ్ ఖాన్ అనే వ్యక్తి నకిలీ పత్రాలు సృష్టించి భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించాడు. దీనిపై హైడ్రా అధికారులు బోరబండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఆక్రమణలో ఉన్న ఇసుక, ఇటుక వ్యాపారాల షెడ్లను తొలగించి, స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

**ఆలయ భూమికి రక్షణ**

అలాగే, కీసర మండలం నాగారం, రామకృష్ణ నగర్‌లోని శివాలయానికి చెందిన 1,365 గజాల స్థలాన్ని కూడా హైడ్రా కాపాడింది. 2017లో 400 గజాల్లో ఆలయాన్ని నిర్మించగా, మిగిలిన స్థలం ఖాళీగా ఉంది. ఈ భూమిని కొందరు స్థానికులు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కాలనీవాసులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన అధికారులు, ఆ భూమి ఆలయానికి చెందినదేనని నిర్ధారించుకున్నారు. వెంటనే ఆ స్థలంలో 'ఈ భూమి దేవాలయానికి చెందినది' అని బోర్డులు ఏర్పాటు చేసి కబ్జాదారుల ప్రయత్నాలకు అడ్డుకట్ట వేశారు. నగరంలో పర్యావరణ సమతుల్యతను కాపాడటం, ప్రభుత్వ ఆస్తులను రక్షించడమే లక్ష్యంగా ఈ చర్యలు కొనసాగుతాయని హైడ్రా అధికారులు పేర్కొన్నారు.

## జగన్ గుంటూరు పర్యటన...
# పలువురు నేతలపై కేసులు నమోదు

అమరావతి, ఫిబ్రవరి 6(భారత శక్తి) : అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించేందుకు వైసీపీ అధినేత చేపట్టిన గుంటూరు పర్యటన సందర్భంగా వైసీపీ నేతలు హల్ చల్ చేశారు. పోలీసు యాక్ట్ 30ను పట్టించుకోకుండా అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించారు. ఈ క్రమంలో పలువురు వైసీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... నల్లపాడులో పోతిన మహేశ్, బలసాని కిరణ్ కుమార్ పై కేసు నమోదయింది. మంగళగిరిలో నూనె ఉమామహేశ్వర్ రెడ్డి, తాడేపల్లిలో దొంతిరెడ్డి వేమారెడ్డిపై, నగరంపాలెం ప్రాంతంలో పానుగంటి చైతన్య, నూరి ఫాతిమా, గుంటూరు పట్టాభిపురంలో అంబటి మురళిపై కేసులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ... వైసీపీ నేతలు చేపట్టిన ర్యాలీల కారణంగా గుంటూరులోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. పోలీసు నిబంధనలను ఉల్లంఘించడం, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించడం చట్ట విరుద్ధమని చెప్పారు. ఈ క్రమంలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# ఈ తరహా రాజకీయాన్ని, ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు

అమరావతి, ఫిబ్రవరి 6(భారత శక్తి) : వైసీపీ అధినేత జగన్ పరామర్శ యాత్రలపై సీఎం చంద్రబాబు ఎదురుదాడికి దిగారు. పరామర్శల పేరుతో గంటల తరబడి ట్రాఫిక్ ఆపి ప్రజలను ఇబ్బంది పెట్టడం, బలప్రదర్శనలతో రౌడీయిజం చేయడం వంటి రాజకీయాలు తన దగ్గర చెల్లవని, ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో తనకు బాగా తెలుసని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడకుండా కేవలం రాజకీయం కోసం బలప్రదర్శనలు చేయడం సరికాదని, ఎన్నికల సమయంలో సత్తా చాటాలని ఆయన హితవు పలికారు. గతంలో కాన్వాయ్‌తో ఒకరి మరణానికి కారణమవ్వడం, బంగారుపాళ్యంలో మామిడి రైతుల కాయలను తొక్కించడం వంటి చర్యలు వారి రౌడీయిజానికి నిదర్శనమని విమర్శించారు. కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గం, కలుగట్లలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. గత ఐదేళ్ల పాలనలో శ్రీవేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠను దెబ్బతీసేలా కల్తీ ప్రసాదంతో టీటీడీని అపవిత్రం చేశారని చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. బాత్రూంలు శుభ్రపరిచే రసాయనాలతో తయారుచేసిన కల్తీ నెయ్యితో లడ్డూలు చేయించారని, దీనిపై సీబీఐ, సిట్ క్లీన్‌చిట్ ఇచ్చిందని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. తాము ఇప్పుడు ఆ తప్పును సరిదిద్ది, నాణ్యమైన లడ్డూ ప్రసాదాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఒకవైపు ప్రతిపక్ష రాజకీయ శైలిపై విమర్శలు గుప్పిస్తూనే, మరోవైపు తమ ప్రభుత్వ అభివృద్ధి అజెండాను, ముఖ్యంగా రాయలసీమ ప్రగతికి సంబంధించిన ప్రణాళికలను ఆయన వివరించారు. ఒకప్పుడు కరవుతో అల్లాడిన రాయలసీమను ఉద్యాన హబ్‌గా మారుస్తున్నామని, ఏటా 200 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు ఈ ప్రాంతం నుంచే వస్తున్నాయని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి సౌకర్యాలతో సీమకు నీరందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. తాను రాయలసీమ బిడ్డనని, ఎన్టీఆర్ కూడా ఈ ప్రాంత ముద్దుబిడ్డేనని గుర్తుచేశారు. గత పాలకులు పోలవరాన్ని గోదాట్లో ముంచేశారని, డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి రూ.400 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఇప్పుడు తాము అదనంగా రూ.1000 కోట్లతో డయాఫ్రామ్ వాల్‌ను పునర్నిర్మిస్తున్నామని, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలం నీటిని రాయలసీమకు మళ్లించిన దూరదృష్టి తమదని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ పేరిట గత పాలకులు డ్రామాలు ఆడారని, అనుమతులు లేవని ఎన్జీటీ ఆపినా మళ్లీ నాటకాలు మొదలుపెట్టారని ఎద్దేవా చేశారు. తాము వెస్ట్ కర్నూలులో వేదవతి ప్రాజెక్టు, గురు రాఘవేంద్ర, రాజోలిబండ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుండ్రేవుల ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రాలతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని, ప్రజలపై ఎలాంటి భారం మోపబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, ఎంపీ నాగరాజు, స్థానిక ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హిందూపురంలో కాల్పుల కలకలం..
# రౌడీషీటర్‌పై పోలీసుల ఫైరింగ్

హిందూపురం, ఫిబ్రవరి 6(భారత శక్తి) : శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలో కాల్పుల ఘటన కలకలం సృష్టించింది. చిలమత్తూరు మండలం ఎర్రకొండ అటవీ ప్రాంతంలో నాగేంద్ర అనే రౌడీషీటర్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో బుల్లెట్ నాగేంద్ర కాలిలోకి దూసుకెళ్లి, అతను తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం, నాగేంద్రను అరెస్ట్ చేసేందుకు సీఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రవి వెళ్లగా, అతను వారిపై కత్తితో దాడి చేశాడు. అనంతరం అక్కడి నుంచి తప్పించుకుని పారిపోతుండటంతో, ఆత్మరక్షణ కోసం సీఐ ఆంజనేయులు అతనిపై కాల్పులు జరిపినట్లు సమాచారం. నిందితుడు నాగేంద్రపై ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కలిపి సుమారు 90 కేసులు ఉన్నాయి. గతంలో హిందూపురంలో అత్తాకోడళ్లపై జరిగిన గ్యాంగ్‌రేప్ కేసులో కూడా ఇతను ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. చాలాకాలంగా తప్పించుకు తిరుగుతున్న నాగేంద్ర కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజా ఘటన చోటుచేసుకుంది. బుల్లెట్ గాయంతో పట్టుబడిన నాగేంద్రను పోలీసులు అదుపులోకి తీసుకుని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సింగపూర్ నుంచి చైనాకు వెళుతున్న నౌకలో భారత అధికారి అదృశ్యం

ఫిబ్రవరి 6(భారత శక్తి) : సింగపూర్ నుంచి చైనా వెళుతున్న నౌకలోని భారత్‌కు చెందిన మర్చంట్ నేవీ అధికారి ఒకరు అదృశ్యమయ్యారు. గత ఏడాది జులైలో ఒక ప్రైవేటు షిప్పింగ్ కంపెనీలో ఒడిశాకు చెందిన సార్థక్ మహాపాత్రో ఉద్యోగంలో చేరాడు. అతడు ప్రయాణిస్తున్న నౌక సింగపూర్ నుంచి చైనాకు తిరిగి వస్తోంది. ఫిబ్రవరి 2వ తేదీన తల్లిదండ్రులు, స్నేహితుల అతడు వీడియో కాల్ ద్వారా మాట్లాడాడు. మరుసటి రోజు నుంచి అతడిని సంప్రదించేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదు. సార్థక్ కనిపించడం లేదని ఆ తర్వాత షిప్పింగ్ కంపెనీ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చింది. సార్థక్ కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని, తన కొడుకును త్వరగా తీసుకురావాలని సార్థక్ తల్లి విజ్ఞప్తి చేశారు.

# సలహాలన్నీ తీసుకోవాలి.. కానీ సరిపోయేది ఎంచుకోవాలి: మోదీ

ఢిల్లీ, ఫిబ్రవరి 6(భారత శక్తి) :"సలహాలు అన్నీ తీసుకోవాలి కానీ మనకు సరిపోయే సలహానే ఎంచుకోవాలి" అని ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులకు సూచించారు. చదువు, విశ్రాంతి, అలవాట్లు, నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడంలో ఒక బ్యాలెన్స్ ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ఆటలను సరదాగా తీసుకోవద్దని, అదొక నైపుణ్యమని హితవు పలికారు. ఈ మేరకు 'పరీక్షా పే చర్చ' కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ విద్యార్థులతో ముచ్చటించారు. పనితీరుకు సంబంధించి ప్రజలు తనకు ఎన్నో విషయాలు చెబుతుంటారని, వారు ఇచ్చే సలహాలు అన్నీ దేశ ప్రధానిగా తాను స్వీకరిస్తానని మోదీ చెప్పారు. ఇలా స్వీకరించిన సలహాలు సూచనలతోనే తన పనివేళల్లో మార్పులు చేసుకున్నట్లు విద్యార్థులకు వివరించారు. అయితే, తాను విలువలను మాత్రం వదులుకోలేదని వివరించారు. ఈ సందర్భంగా జూదం జోలికి వెళ్లవద్దని వారిని హెచ్చరించారు. ఇంటర్నెట్ తక్కువ ధరకే లభిస్తుందని సమయం వృథా చేసుకోవద్దని హితవు పలికారు. పరీక్షలను పండుగలా చేసుకోవాలని, మీతో మీరే పోటీపడాలని మోదీ వారికి సూచనలు చేశారు.

# ఖర్మాన్‌ఘాట్‌లో 'మాంగళ్య' కాంతులు.. 28వ శాఖను ప్రారంభించిన నటి శ్రీలీల

* **వస్త్ర వ్యాపార రంగంలో అగ్రగామిగా దూసుకెళ్తున్న సంస్థ**
* **సందడిగా మారిన ప్రారంభోత్సవం.. భారీగా తరలివచ్చిన అభిమానులు**

హైదరాబాద్ (ఖర్మాన్‌ఘాట్) ఫిబ్రవరి 6 (భారత శక్తి) : నాణ్యతకు మారుపేరుగా, సామాన్యుడి నుంచి సంపన్నుడి వరకు అందరికీ అందుబాటు ధరల్లో వస్త్రాలను అందిస్తున్న మాంగళ్య షాపింగ్ మాల్ తన సరికొత్త 28వ శాఖను ఖర్మాన్‌ఘాట్‌లో ఘనంగా ప్రారంభించింది. శుక్రవారం జరిగిన ఈ వేడుకకు ప్రముఖ సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు.

**ఉత్సాహభరితంగా ప్రారంభోత్సవం**

రిబ్బన్ కట్ చేసిన అనంతరం శ్రీలీల మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించారు. అక్కడి కలెక్షన్లను చూసి ఆమె ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ఖర్మాన్‌ఘాట్ ప్రజలకు మాంగళ్య రూపంలో ఒక అద్భుతమైన





ఫ్యాషన్ డెస్టినేషన్ అందుబాటులోకి రావడం సంతోషంగా ఉంది. ఇక్కడి ప్రజలు ఈ మాల్‌ను ఆదరించి విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాను" అని తెలిపారు. అభిమాన నటిని చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడంతో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది.

* **స్థానికులకు ఉపాధి కల్పించడం అభినందనీయం: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే శ్రీ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. తన నియోజకవర్గ పరిధిలో ఇంత పెద్ద షోరూమ్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. దీనివల్ల స్థానిక యువతీ యువకులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.

* **మాంగళ్య ప్రస్థానం.. లక్ష్యం**

మాంగళ్య డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున తదితరులు మాట్లాడుతూ సంస్థ ప్రస్థానాన్ని వివరించారు:
ప్రారంభం: 2012లో వరంగల్‌లో మొదలైన ఈ ప్రస్థానం నేడు మూడు రాష్ట్రాలకు విస్తరించింది.
స్వంత మగ్గాలు: అత్యాధునిక ట్రెండ్స్‌కు అనుగుణంగా స్వంత హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను రూపొందించడం మా ప్రత్యేకత.
ధరల శ్రేణి: సామాన్యులకు సైతం అందుబాటులో ఉండేలా రూ. 99 నుంచి మొదలై, ఖరీదైన రూ. 1 లక్ష వరకు వెడ్డింగ్ కలెక్షన్లు ఇక్కడ ఉన్నాయి. పెళ్లి షాపింగ్‌కు ఇక దూరభారం లేదు!
ఖర్మాన్‌ఘాట్ పరిసర ప్రాంతాల ప్రజలు వివాహ వేడుకల షాపింగ్ కోసం సిటీలోని ఇతర సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఒకే చోట అన్ని రకాల వెరైటీలను అందుబాటులోకి తెచ్చామని నిర్వాహకులు వెల్లడించారు.

* **విస్తరణ పథంలో.. పాన్ ఇండియా దిశగా..**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో విజయవంతంగా కొనసాగుతున్న మాంగళ్య, త్వరలోనే మరో 9 నుండి 10 కొత్త ప్రాజెక్టులను ప్రారంభించనుంది. భవిష్యత్తులో తమిళనాడుకు కూడా విస్తరించి, దేశవ్యాప్తంగా నంబర్ వన్ వస్త్ర వ్యాపార సంస్థగా ఎదగడమే లక్ష్యమని డైరెక్టర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



## మున్సిపల్ఎన్నికల ప్రచారానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

హైదరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 6(భారత శక్తి) : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రావడం తో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనసమ్మకు ఘన స్వాగతం పలికారు పట్టణంలోని 14వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అందెమోహన్, 15వ వార్డులో మరియా బేగంల తరపున ఆయన ఇంటింటి ప్రచారం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, తాండ్ర కాశీనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపి శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆయనకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు కాంగ్రెస్ అభిమానులు మేడల మీద నుంచి పూల వర్షం కురిపించారు భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు, ముఖ్యంగా మహిళలు నృత్యాలతో, భజంత్రీలతో ఆయనకు స్వాగతం పలికారు.

# చేతి గుర్తును దొంగలు ఎత్తుకెళ్లారు: జీవన్‌రెడ్డి భావోద్వేగం

* **కన్నీరు పెట్టుకున్న మాజీ మంత్రి.. జగిత్యాల ప్రచారంలో ఉద్వేగభరిత ప్రసంగం**

జగిత్యాల/హైదరాబాద్ (భారతశక్తి): "నా గొంతు కోయాలంటే ముందు నా భుజాలు తెగనరకాలి.. నా కోసం ప్రాణపణంగా పనిచేసిన కార్యకర్తలకు టికెట్లు ఇవ్వకుండా అన్యాయం చేశారు" అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి కన్నీటిపర్యంతమయ్యారు. ఫిబ్రవరి 11న జరగనున్న జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన ఓటర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలా ఉన్న నాయకులను కాదని, పక్క పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై ఆయన పరోక్షంగా తన ఆవేదనను వెళ్లగక్కారు.

* **నేను చేసిన పాపం ఏంటి?**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. జగిత్యాల పట్టణ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేశానని గుర్తు చేసుకున్నారు. "గతంలో కె.చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే పోరాడి రూ. 70 కోట్లు మంజూరు చేయించాను. పట్టణ ప్రగతి కోసం ఇంతగా పాటుపడిన నాకు ఇప్పుడు ఈ పరిస్థితి ఎదురవ్వడం బాధాకరం. పార్టీ గుర్తును



దొంగలు ఎత్తుకెళ్లినట్లుగా ఉంది. నేను చేసిన పాపం ఏంటి?" అని ఆయన ప్రశ్నించారు. జగిత్యాల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని, ఆ తర్వాత యావర్ రోడ్డులోని అక్రమాలను తొలగిస్తానని ఆయన స్పష్టం చేశారు.

* **ఓటుతోనే బుద్ధి చెప్పాలి:**

రాహుల్ గాంధీ ఆశయాలకు విరుద్ధంగా పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయని జీవన్‌రెడ్డి విమర్శించారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచిన వారు అదే పార్టీలో కొనసాగాలని రాహుల్ చెబుతుంటే, క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరేలా ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు. "గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ మారిన వారిని రాళ్లతో కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కానీ మనం చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు.. రేవంత్ రెడ్డి అన్నట్లుగా రాళ్లతో కాకుండా, రాబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో వారికి బుద్ధి చెప్పాలి" అని ఓటర్లకు పిలుపునిచ్చారు. చివరగా, తన వెంట నడిచిన కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేది లేదని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.



## శ్రీశైలం దేవస్థానం
# హుండి ఆదాయం 3.76 కోట్లు..!

హైదరాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 (భారత శక్తి ): శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల ఉభయ దేవాలయంలో ఉండిల లెక్కింపు శుక్రవారం ముగిసింది. హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,76,22,452/ నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 25 రోజులలో ( 12.01.2026 నుండి 05.02.2026 వరకు) సమర్పించడం జరిగింది. ఇందులో ఉభయ దేవాలయాల హుండీల ద్వారా 3,73,32,470/లు మరియు అన్న ప్రసాదవితరణ హుండీల ద్వారా రూ. 2,89,982లు లభించాయి. కాగా అప్రైజర్ హాజరు కాని కారణంగా బంగారు, వెండి లెక్కించబడలేదు. అదేవిధంగా 526 - యుఎస్ఏ డాలర్లు, 84 - సింగపూర్ డాలర్లు, 140 - కెనడా డాలర్లు, 10 ఆస్ట్రేలియా డాలర్లు, 10 - ఈరోస్, 55 ఇంగ్లాండు ఫౌండ్స్, 28



మలేషియా రింగిట్స్, 10 సౌదీరియాల్స్, 800 ఓమన్ బైసా, 1435- యు.ఎ.ఇ దిర్హామ్స్ ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా 'వెల్‌నెక్స్' పునరావాస కేంద్రం ప్రారంభం

* **ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**
* **పేదలకు నాణ్యమైన వైద్యం అందాలి: పద్మవిభూషణ్ వెంకయ్య పిలుపు**

ఎల్బీనగర్, ఫిబ్రవరి 6 (భారత శక్తి): నేటి యాంత్రిక జీవనంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని, 'ఆరోగ్యమే మహాభాగ్యం' అన్న సూత్రాన్ని అందరూ పాటించాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి, పద్మవిభూషణ్ యం. వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఎల్బీనగర్ నియోజకవర్గం బాలాజీ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన *'వెల్‌నెక్స్ మెడికల్ రిహాబిలిటేషన్ సెంటర్'*ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

* **మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యం:**

ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, వివిధ వ్యసనాల బారిన పడిన వారు తిరిగి సాధారణ జీవితం గడపడానికి ఇలాంటి పునరావాస కేంద్రాల అవసరం ఎంతో ఉందన్నారు. "శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక శక్తిని పెంపొందించుకోవడం ముఖ్యం. నిపుణులైన సైకాలజిస్టులు, థెరపిస్టుల పర్యవేక్షణలో కౌన్సిలింగ్, ఫిజియోథెరపీ వంటి సేవలు అందించడం అభినందనీయం" అని ఆయన కొనియాడారు.

* **ప్రభుత్వాల బాధ్యత విద్యావైద్యం**

విద్యా, వైద్య రంగాలు రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన





బాధ్యతగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. పేద, ధనిక అన్న తేడా లేకుండా అందరికీ ఉచితంగా, నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. అలాగే, యువత కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకుని సమాజంలో నాయకత్వ పాత్ర పోషించే స్థాయికి ఎదగాలని సూచించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వెల్‌నెక్స్ సెంటర్ ప్రజారోగ్య రంగంలో ఒక మైలురాయిగా నిలవాలని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. వెల్‌నెక్స్ సెంటర్ యజమానులు డాక్టర్ స్వాతి ప్రత్తిపాటి, డాక్టర్ సిద్ధార్థ్ సాయి, కామినేని ఆస్పత్రి ఎండీ శశిధర్, ఆర్ఎస్ఎస్ ఏపీ ప్రాంత సంఘచాలక్ సుందర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, కొప్పుల విఠల్ రెడ్డి సహా పలువురు ప్రముఖులు, కార్యకర్తలు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో జాతీయ రహదారులకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలి

: **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 06 (భారత శక్తి) : జిల్లా పరిధిలో జాతీయ రహదారులకు అవసరమైన మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జాతీయ రహదారి సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ రహదారులపై ఏర్పడిన గుంతలను పూడ్చివేయాలని అన్నారు. రహదారుల వెంబడి పటిష్టమైన లైటింగ్ ఉండాలని అన్నారు. అవసరమైన ప్రదేశాల్లో వివిధ రకాల సూచికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జీబ్రా క్రాసింగ్ లు, ఇతర క్రాసింగ్ మార్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించడం అధికారుల బాధ్యత అని తెలిపారు. జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల పైన జరుగుతున్న మరమ్మత్తుల పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చేపట్టే భద్రత చర్యల వల్ల రహదారుల వెంట ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జాతీయ రహదారి సంస్థ ఇంజనీరింగ్ అధికారి సుభాష్ బాబు, ఆర్ అండ్ బి డిఈఈ భీమ్ సింగ్, మున్సిపల్, ఇంజనీరింగ్, రవాణా శాఖల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.